లఘు గ్రంథములు

మొదటి భాగము

ఇందులో :

1. వేదాంతి ధ్వాంత నివారణము
2. గోకరుణానిధి
3. భాగవత ఖండనము
4. లక్ష్మీ సూక్తము

మహర్షి దయానంద సరస్వతి
విరచితము

"కళాప్రపూర్ణ" డా. పం. గోపదేవ్
అనుకర్త

ప్రకాశకులు:
ఆర్య సమాజము, కూచిపూడి-522 313

అంబా దర్శన గ్రంథమాల - 2000 ప్రతులు

సర్వస్వామ్యములు:
ఆర్యసమాజము- కూచిపూడి

ఉగాది 1993
వెల : 10-00

ప్రతులకు:

1. ఆర్యసమాజము, కూచిపూడి-522 313. (తెనాలి తాలుకా)
2. మాశెట్టి వేంకటేశ్వర రావు, 3-3-738,
కంచరి బజారు, సికింద్రాబాదు-3.

ముద్రణ:

గీతా ప్రెస్, శివాజీ నగర్, సికింద్రాబాద్-3.

అంబా దర్శన గ్రంథమాల

మహారాజపోషకులు:- రూ.15,000లు అంతకుపైన నిచ్చువారు
రాజపోషకులు:- రూ.10,000లు అంతకుపైన నిచ్చువారు
పోషకులు:- రూ.5,000లు అంతకుపైన నిచ్చువారు

మహారాజపోషకులు:

1.	శ్రీమతి కొత్తపల్లి యామినీదేవి	కూచిపూడి
2.	శ్రీ బెల్లె జగదీశ్వరయ్యశ్రేష్ఠి	సికిందరాబాద్
3.	శ్రీ మాశెట్టి వేంకటేశ్వర రావు	సికిందరాబాద్
4.	శ్రీ కొసరాజు మాధవయ్య	తెనాలి
5.	డా.శ్రీ వై.వి. సుబ్బారావు, సరోజనీదేవి	గుంటూరు
6.	శ్రీ గ్రంధి కామరాజు	విజయవాడ
7.	శ్రీ కావూరి జయచంద్రవర్మ	కూచిపూడి
8.	శ్రీ చదలవాడ అచ్చేశ్వరరావు, రాజ్యలక్ష్మి	కూచిపూడి
9.	శ్రీమతి చదలవాడ లక్ష్మమ్మ	కూచిపూడి
10.	శ్రీ మర్రెడ్డి గురవారెడ్డి	తూములూరు
11.	శ్రీ చంద్రయ్య & సన్సు-అలవాల	సికిందరాబాద్
12.	శ్రీ యం.యస్. బాలకృష్ణ, సుధాకర్	సికిందరాబాద్
13.	శ్రీ ఉప్పల రాజేశ్వర రావు	సికిందరాబాద్
14.	శ్రీ కొసరాజు తిరుమలరావు, సూర్యకుమారి	కురుమద్దాలి
15.	శ్రీ గర్రె సుబ్బారావుగుప్త, నాంచారమ్మ	గుంటూరు
16.	శ్రీ జక్కిరెడ్డి సీతారామరెడ్డి	సికిందరాబాద్
17.	శ్రీ తుమ్మల వల్లభయ్య	కూచిపూడి
18.	శ్రీ నోముల స్వామిదాస్, శ్రీ శ్రీపతి వెంకటరావు	సికిందరాబాద్
19.	శ్రీ వాసంశెట్టి రామకృష్ణారావు	వలసపాకల
20.	శ్రీ బొల్లేపల్లి సత్యనారాయణ	గుంటూరు

రాజపోషకులు:

1.	శ్రీ కావూరి సంగయ్య	కూచిపూడి
2.	శ్రీ జె. వెంకటరావు	వరంగల్
3.	శ్రీ బి. శంకరలాల్	హైదరాబాద్
4.	శ్రీ యలవర్తి రామకోటయ్య, సీతారత్నం	కూచిపూడి
5.	శ్రీ కుమ్మరి పోచయ్య	సికిందరాబాద్
6.	శ్రీమతి బొర్రా వేంకటరత్నమ్మ	కూచిపూడి
7.	శ్రీ యం. భూపతిరావు, ప్రజ్ఞాపురం	హైదరాబాద్
8.	శ్రీ సరిదె శ్రీనివాసరావు, కనకలక్ష్మి	రేలంగి, గోదావరి(జి)
9.	శ్రీ వి.యస్.గుప్త	కొత్తగూడెం
10.	కీ.శే. మరిపెద్ది సిద్దయ్య ధర్మపత్ని చంద్రమ్మ	మర్మముల
11.	శ్రీమతి చదలవాడ రాజ్యలక్ష్మి	కూచిపూడి
12.	శ్రీ తలశిల శ్రీరాములు	నాగాయలంక

పోషకులు:

1.	శ్రీ మేకా రామకృష్ణయ్య	కూచిపూడి
2.	శ్రీ జాస్తి వెంకటప్పయ్య, తులశమ్మ	కూచిపూడి
3.	శ్రీమతి దాసరి రామకోటమ్మ	కూచిపూడి
4.	శ్రీమతి కన్నెగంటి శైలసుత నవరత్నకుమారి	కూచిపూడి
5.	శ్రీ కోట్ల రమణారెడ్డి	సికిందరాబాద్
6.	శ్రీ పోలం వీరయ్య సోదరులు	సికిందరాబాద్
7.	శ్రీ కోడూరి సుబ్బారావు	సికిందరాబాద్
8.	శ్రీ దుర్గా సత్యనారాయణ, కృష్ణవేణి	తణుకు
9.	శ్రీ కావూరి శివరామయ్య	మోపిదేవి
10.	శ్రీ గడ్డిపాటి వేంకట కృష్ణయ్య	అమృతలూరు
11.	శ్రీ చుండూరి శ్రీహరిరావు, శాంతకుమారి	గుంటూరు
12.	శ్రీ మల్లాది సూర్యనారాయణ మూర్తి	రాజంపేట (తూ.గో.)



మహర్షి దయానంద సరస్వతి

1. సత్యార్థప్రకాశము, 2. వేదతత్త్వ ప్రకాశము (ఋగ్వేదాది భాష్యభూమిక), 3. దయానంద ఋగ్వేద భాష్యభాస్కరము 1, 2, 3 భాగములు, 4. శ్రీమద్భగవద్గీత, 5. శ్రీ స్వామి దయానంద సరస్వతి జీవిత చరిత్ర, 6. అర్థ ధర్మ మీమాంస, 7. డా.పం.గోపదేవ్ ఆత్మచరిత్ర, 8. గురువు విరజానంద జీవితచరిత్ర

9. ఈశావాస్యోపనిషత్తు, 10. కేనోపనిషత్తు, 11. కఠోపనిషత్తు, 12. ప్రశ్నోపనిషత్తు, 13. ముండకోపనిషత్తు, 14. మాండూక్యోపనిషత్తు, 15. తైత్తిరీయోపనిషత్తు, 16. ఐతరేయోపనిషత్తు, 17. శ్వేతాశ్వతరోపనిషత్తు, 18. ఛాందోగ్యోపనిషత్తు, 19. బృహదారణ్యకోపనిషత్తు

20. న్యాయదర్శనము, 21. వైశేషికదర్శనము, 22. సాంఖ్యదర్శనము, 23. యోగదర్శనము, 24. వేదాంతదర్శనము (వ్యాసకృత బ్రహ్మ సూత్రములు)

25. ఆస్తికవాదము, 26. ఆర్యాభివినయము, 27. ఆర్యగృహిణి, 28. సంస్కారవిధి, 29. ఈశావాస్యోపన్యాసములు, 30. పూజ, 31. వైదికదినచర్య, 32. వైదికవినతి (స్వాధ్యాయమంజరి) 1, 2 భాగములు, 33. ఏసుక్రీస్తు రహస్య జీవనము, 34. వ్యవహారభానువు, 35. బ్రాహ్మణగోవు (గవిసూక్తము), 36. మాతృభూమి స్వరాజ్యము (పృథ్వీసూక్తము), 37. ఆర్యావర్తవాణి, 38. వైదిక పర్వ పద్ధతి, 39. ఆర్యసమాజ నియమములు - ఉపనియమములు

లఘు గ్రంథములు

మొదటి భాగము

1. వేదాంతి ధ్వాంత నివారణము, 2. గోకరుణానిధి, 3. భాగవత ఖండనము, 4. లక్ష్మీసూక్తము

రెండవ భాగము

1. అవశూద్రాధి కరణము, 2. శంకరపీఠాధిపతులు-అంటరానివారు, 3. హేతువాది దయానంద, 4. జాతీయత, 5. ఆర్యసమాజమననేమి ?

మూడవ భాగము

1. వేదమే యీశ్వరీయము (బైబిలు - ఖురానులు కావు), 2. ఈశ్వర స్వరూపము, 3. వైదిక వర్ణవ్యవస్థ, 4. ఈశ్వరుడు ప్రత్యక్షసిద్ధమా ?, 5. ఓమ్ స్మర

నాల్గవ భాగము

1. వైదిక త్రైతవాదము, 2. మనము హిందువులమా ?, 3. శ్రీరామనవమి సీతాకల్యాణము, 4. దర్శనములు, 5. అహం - నేను

అంబా దర్శన గ్రంథమాల-41

వేదాంతి ధ్వాంత నివారణము

(వేదాంతుల యజ్ఞాన నివారకము)

—ఓమ్—

వేదాంతి - ధ్వాంత - నివారణము

నవీనతరులైన వేదాంతులు (శంకరాచార్యులు మొదలు నేటివఱకు గల వేదాంతులు) అర్థములకు కపోలకల్పితములగు అనర్థములు కల్పించి లోకమునకు హానిమాత్రమే చేయుచున్నారు. అభిమానము, దురాగ్రహము మున్నగు దోషములలో మానవులను ప్రవర్తింపజేసి వారిని దుఃఖసాగరమున ముంచుచున్నారు. కావున అల్పజ్ఞులు - మందమతులైనవారు వీరి వాగ్జాలమున జిక్కి వలలో చిక్కువడిన చేపలవలె జన్మమరణక్లేశములతో గూడినవారై, యధార్మికులై దరిద్రత, పరాధీనత మున్నగు దుఃఖరూప కారాగారమున నెల్లపుడు బద్ధులై కాలము గడుపుచున్నారు

వీరు (1) జీవుని బ్రహ్మమందురు. (2) స్వయముగా పాపపుణ్య కార్యములు చేయుచు తాము కర్తలము, భోక్తలము కామందురు. (3) జగత్తు మిథ్య - కల్పిత మందురు. (4) మోక్షమున జీవుడు లయమగు నందురు. మఱియు వాస్తవమున బంధమోక్షాదులన్నియు మిథ్యలే యందురు.

వీరంగీకరించు నీనాలుగు విషయములలో గల మిథ్యాత్వము నిట సంక్షేపముగా వివరించుచున్నాము. (1) జీవుడు బ్రహ్మమే యనుటకు వీరు "ప్రజ్ఞాన మానందం బ్రహ్మ" అను వాక్యమును ప్రమాణముగా నొసంగుదురు. ఇయ్యది ఋగ్వేదవాక్యమనియు నుడువుదురు. కాని ఋగ్వేదమునగల పదిమండలములలోను ఈ వాక్యమెక్కడను కనిపింపదు. ఋగ్వేదమునకు వ్యాఖ్యానమైన 'ఐతరేయ' బ్రాహ్మణమున ఈ వాక్య మున్నది. అందును 'ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ. బ్రా. ౫. ౩.)అనియే పాఠ మున్నది. 'ఆనందమ్' అను పదము లేదు. 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను నీవాక్యమున బ్రహ్మస్వరూపము నిరూపింపబడినది :—

'ప్రకృష్టం జ్ఞానం యస్మిన్ తత్ ప్రజ్ఞానం, అర్థాత్ ప్రకృష్ట జ్ఞాన స్వరూపమ్.' - ప్రకృష్టజ్ఞానము స్వరూపముగా గలది బ్రహ్మము

అనియర్థము. పూర్ణజ్ఞానమే బ్రహ్మమునకు స్వరూపము. అనగా ప్రజ్ఞానము విశేషణమగుట చేత బ్రహ్మమున అవిద్యాంధకారము - అజ్ఞాన లేశముకూడ నిప్పుడుకాని, యింతకు బూర్వము కాని, యికముందుగాని లేదని భావము. అజ్ఞానమెన్నడు బ్రహ్మమున కంటదని తాత్పర్యము. బ్రహ్మమనగా నన్నింటికంటెను పెద్దది. సర్వజగత్తును వృద్ధిచేయునది, తన భక్తులకు మోక్షము నొసంగి మిక్కిలి ఆనందమును గలిగించునది. అట్లే లోకవ్యవహారము నందును నెక్కువ సుఖము నొసంగునది యని యర్థము. ఇదియే పరమాత్మని స్వరూపము, స్వభావమును.

ఈ వాక్యమును నవీనవేదాంతులు మహావాక్యమందురు. అట్లనుటకు ప్రమాణము లేదు. ఋషికృతగ్రంథములలో నెక్కడను నియ్యది మహావాక్యమని వ్రాయబడి యుండుట చూడము.

రెండవవాక్యము :- "అహం బ్రహ్మాస్మి" (బృ. ఉ.1.4.10) ఈ వాక్యమునకు వేదాంతులు 'నేను బ్రహ్మమునై యున్నాను' అని యర్థము చెప్పుదురు. అనగా నేను బ్రహ్మమునే, కాని భ్రాంతివలన జీవుడనైతిని. ఇప్పుడు 'నేను సాక్షాత్తుగా బ్రహ్మమునే' అని తెలిసికొంటిని. అని వివరింతురు. కాని పైవాక్యమునకు నిది యనర్థమే కాని అర్థమెన్నడును గాదు. ఈయర్థమేవిధముగ జూచినను సరియైనది కాదు. గ్రంథములోని పూర్వాపర సంబంధములు చూడకయే చోరునివలె మధ్యనుండియొకవాక్య భాగమును దీసికొని తమయిష్టమునకు దగిన యర్థము చెప్పి స్వార్థమును సాధించు కొనుచున్నారు.

చూడుడు. ఈ వచనమునకుగల పూర్వాపర సంబంధ మిట్లున్నది. (శతపథ బ్రాహ్మణము - కాండము 14, ప్రపాఠకము 3 బ్రాహ్మణము 2, కండిక 18)

"ఆత్మేత్యేవోపాసీత. అత్ర హ్యేతే సర్వ ఏకం భవన్తి" ఇత్యుపక్రమ్య 'తదేతత్ ప్రేయః పుత్రాత్, ప్రేయో విత్తాత్, ప్రేయోఽన్యస్మాత్ సర్వస్మాదంత రతరం యదయమాత్మా. స యోఽన్యమాత్మనః ప్రియం బ్రువాణం బ్రూయాత్, ప్రియం రోత్స్యతీ తీశ్వరో హ తథైవ స్యాదాత్మాన మేవ ప్రియముపాసీత. సయ ఆత్మానమేవ ప్రియ ముపాస్తే

న హాస్యప్రియం ప్రమాయుక్తం భవతి' 19.

"తదాహుః, యద్ బ్రహ్మవిద్యయా సర్వం భవిష్యంతో మనుష్యా మన్యన్తే కిము తత్ బ్రహ్మ వేద్యస్మాత్తత్ సర్వమభవదితి" 20.

"బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీత్. తదాత్మానమేవా వేదహం బ్రహ్మాస్మీతి. తస్మాత్తత్ సర్వమభవత్ తద్ యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తదభవత్ తథర్షీణాం తథా మనుష్యాణామ్." 21 "తద్ధైతత్ పశ్యన్నృషిర్ వామదేవః ప్రతిపేదే - అహం మనురభవం సూర్యశ్చేతి. తదిద మప్యేతర్హి య ఏవం వేదాఽహం బ్రహ్మాస్మీతి స ఇదం సర్వం భవతి. తస్య హ న దేవాశ్చ నాభూత్య ఈశత ఆత్మా హ్యేషాం స భవతి అథ యోఽన్యాం దేవతా ముపాస్తే అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద, యథా పశురేవం స దేవానాం యథాహ వై బహవః పశవో మనుష్యం భుంజ్యురేవ మేవైకః పురుషో దేవాన్ భునక్త్యేకస్మిన్నేవ పశావాదీయమానేఽప్రియం భవతి కిము బహుషు. తస్మాదేషాం తన్న ప్రియం యదేతన్మనుష్యా విద్యుః." 22

(ఆత్మా) అతతి = సర్వత్ర వ్యాప్నోతీత్యాత్మా = పరమేశ్వరః సర్వత్ర - అంతట వ్యాపించి యుండువాడు కావున పరమేశ్వరుడు ఆత్మ యనబడును. ఆ పరమేశ్వరునే జీవులెల్లరు నుపాసింపవలయును. అన్యు నుపాసింపరాదు. ఈ ప్రకరణమున బ్రహ్మమే-ఆత్మయే ఉపాస్యముగా వర్ణింపబడినది. పరమేశ్వరుడు సర్వవ్యాపి, సర్వాంతర్యామి. ఆపర బ్రహ్మ మన్నింటికంటెను ప్రియస్వరూపము కలది. కావున దానినే యుపాసింపవలయును. పుత్రాది సంతానము, ధనము, జగత్తునందలి సర్వసత్యపదార్థములు వీనియన్నింటి కంటెను ఆ పరబ్రహ్మమే మిక్కిలి ప్రియము అది అంతరతరము. అయ్యది జీవాత్మలందు వ్యాపించి యున్నది. అది ఆత్మలకాత్మ. అంతర్యామి. అట్టి పరమేశ్వరునికంటె అన్యమును ప్రియమని చెప్పువానినిగూర్చి యిట్లు చెప్పవలయును. పరమాత్మకంటె నీవు అన్యమును ప్రియమని చెప్పుచున్నావు. కావున నీవు దుఃఖసాగరమునబడి యెల్లప్పుడు నేడ్చెదవు. పరమాత్మని విడిచి యన్యమును ప్రియముగా నెంచి యుపాసించువాడు ఎల్లప్పుడు దుఃఖములను

బొందును. ఇట్లే పాషాణాదులను పూజించువారెల్లపుడు నేడ్చును. అందు వలన (ఆత్మానమేవ ప్రియముపాసీత. స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే న హాస్యప్రియం ప్రమాయుకం భవతి)పరమేశ్వరు నుపాసించు నతనికి ఆనందమెన్నడు నాశము (ప్రమాయుకము) కాదు. అతని కెల్లపుడు స్థిరసుఖము కలుగును. కారణమేమన (అత్ర హ్యేతే సర్వ ఏకం భవంతి) బ్రహ్మజ్ఞానము బొందినవారెల్లరు పరస్పరము ప్రేమించు కొనుచు, నొకరి సుఖదుఃఖములను మఱియొకరు తన సుఖదుఃఖముల వంటివిగా జూడగలరు. అట్లే యెల్లప్రాణులు సుఖదుఃఖములతో నేకీభవించి యుండువారలు సుఖోన్నతికొఱకు ప్రయత్నింతురు. అట్టివారు ఇతరాత్మలను తనయాత్మలవలె నెంచగలరు. (19)

(తదాహుః) :— 'పరమేశ్వరుని సామర్థ్యమువలననే జగత్తు జనించినది. అతడే సర్వజగత్తునకు కర్త. అని బ్రహ్మవిద్యాయుక్తులు చెప్పుదురు. ఇదియే వారి నిశ్చయము. జగత్తనందంతటను ఆబ్రహ్మ వ్యాపించి యెల్లరను రక్షించుచున్నది. ఈ జగత్తునకు మఱియొందేదియు (నిమిత్త) కారణము కాదు. (20)

(బ్రహ్మ వా ఇదమ్) :— సృష్టికి బూర్వము సర్వశక్తిమంతమగు బ్రహ్మమొక్కటియే యుండెను. ఆబ్రహ్మము తనను (అహం బ్రహ్మాస్మీతి తదేవావేత్) తాను బ్రహ్మమని తెలిసికొనెను. బ్రహ్మ తనను దానెన్నడు విస్మరింపదని భావము. ఆ బ్రహ్మ సామర్థ్యము వలననే సమస్తజగత్తు నుద్భవించెను. విద్వాంసులలో అవిద్యా నిద్రనుండి మేల్కొని జగత్తునుత్పన్నమొనర్చునది బ్రహ్మమని యెరుంగువాడు బ్రహ్మానందసుఖమును బొందగలడు. మనుష్యులలోను, ఋషులలోను నెవడు అవిద్యాంధకారమును బ్రహ్మవిద్యాప్రకాశము మూలమున తొలగించుకొనునో యతడే బ్రహ్మమునందలి నిత్యసుఖమును బొందును. (21)

(తద్ధైతత్) :— ఆ బ్రహ్మమును వామదేవమహర్షి పొందినవాడై 'నేను మనువు, సూర్యుడు నను పేరుగల ఋషిదేహధారి నైతి ననియో, లేక సూర్యలోకస్థజన్మము గలవాడ నైతిననియో, పరమేశ్వరుని

ధ్యానమున నిమగ్నుడై సమాధిస్థితియందు జ్ఞానమును బొందును.- తన పూర్వజన్మల జ్ఞానము కలవాడగునని భావము. అట్టి విజ్ఞానము - సామర్థ్యముగలవాడే (య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి) నేను బ్రహ్మను- బ్రహ్మస్థుడను - నాకు వెలుపల లోపల నంతటను బ్రహ్మమే యున్నది. కావున నేను బ్రహ్మస్థుడను అని గుర్తించును. కావున 'బ్రహ్మాస్మి' అనగా 'నేను బ్రహ్మస్థుడనైతిని' అను నీ జ్ఞానము సమాధిప్రజ్ఞ - సమాధిస్థితితో కలుగు జ్ఞానమని భావము. అంతేకాని తానే బ్రహ్మమని కాదు. అందువలన 'అహం బ్రహ్మాస్మి' అను వాక్యమునకు 'నేను బ్రహ్మము' అని యర్థము చెప్పుట తగదు. ఇట్టి జ్ఞానముగల పురుషుడు సర్వసుఖమును బొందును. అతని యెదుట నితర విద్వాంసులు ఐశ్వర్యవంతులనబడరు. ఇట్టి బ్రహ్మోపాసకుడు ఎల్ల విద్వాంసులకు ప్రియుడగును.

ఆకాశము గృహముకంటె భిన్నముగా - వేఱుగా నుండదు, గృహము ఆకాశముకంటె వేఱుగానుండదు. అంతమాత్రమున ఆకాశము గృహము రెండు నొక్కటే యనరాదు. అవి రెండును వేఱనియే చెప్పవలయును. అట్లే జీవాత్మ, పరమాత్మ రెండును ఒకదానిని విడిచి మఱియొకటి వేఱుగా నుండజాలవు. కాని అంతమాత్రమున రెండును ఒక్కటియే యనరాదు అవి రెండును వ్యాప్యవ్యాపక సంబంధము కలవగుటవలన భిన్నములని కాని అభిన్నములని కాని చెప్పవీలుపడదు. పరమాత్మ వ్యాపకము, అంతట నుండునది. జీవాత్మ వ్యాప్యము. కావున వ్యాప్యము వ్యాపకమును విడిచియుండదు. అందువలననే బృహదారణ్యకపు నాఱవ ప్రపాఠకమున నిట్లు స్పష్టముగా వర్ణింపబడినది.-

"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో యమాత్మా న వేద; యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః" (ఓజీవా!) అమృతస్వరూపుడు, ఉపాస్యుడు నగు పరమేశ్వరుడు నీలో అంతర్యామియై వ్యాపకుడై నిండియున్నాడు. ఇట్లు నీతో కలిసి యుండియు, నీకంటె భిన్నుడుగా - వేఱుగానున్నాడు. నీవతని నెఱుగకున్నావు. నీవతనికి శరీరము - జీవునకీ స్థూలశరీరమైనట్లు పరమాత్మకు నీవు శరీరమువలె నున్నావు. అతడు నీలోనుండి నిన్ను నియమించు

చున్నాడు. ఆ యంతర్యామిని విడిచి యన్యము నుపాసింపకుము.

పరమేశ్వరుని విడిచి యితరములైన యింద్రియాదులను కాని (జీవధారులైన) విద్వాంసులనుగాని బ్రహ్మముగా నెఱుగువాడు, వానిని ఉపాసించువాడు, నేను ఈశ్వరుని ఉపాసకుడను కాను అని యభిమానించు వాడు, పరమేశ్వరుని కంటె నేను భిన్నుడను - దూరముగా నుండు వాడను, అతడు నన్ను విడిచి యెక్కడో దూరముగా నుండువాడు, అతనితో నాకెట్టి ప్రయోజనము లేదు. అని యెంచువాడు, ఈశ్వరుడే లేడను వాడు, లేక 'నేనే బ్రహ్మమును' అనువాడును ఇంద్రియములకు లేక విద్వాంసులకును పశువగును. పరమేశ్వరు నుపాసింపనివాడు పశువు వంటి వాడని భావము. (22).

ఇట్టి ప్రకరణ మంతయు విచారింపక మధ్య నుండి నాలుగక్షర ములను గ్రహించి వానికనర్థములను గల్పించినంత మాత్రమున నది ప్రమాణము కానేరదు. 'అహం బ్రహ్మాస్మి' అను నీ వాక్యము కూడ యజుర్వేదమునకు సంబంధించినదిగా జెప్పుదురు. అది కానేకాదు. శత పథ బ్రాహ్మణము నందలి దీవాక్యము. ఇదియు మహా వాక్యమందురు. దీనిని మహా వాక్యమని యే ఋషియు తన గ్రంథమున నెక్కడను వ్రాయలేదు.

మూడవ వాక్యము :- "తత్త్వ మసి" ఇది సామవేద వాక్య మందురు. కాని యియ్యది సామవేదమున నెక్కడను లేదు. సామ బ్రాహ్మణమునకు భాగమైన ఛాందోగ్యోపనిషత్తునందలివాక్యము (6-8-7). ఈ వాక్యమునకును నవీన వేదాంతులు ప్రకరణ బద్ధమైన అర్థమును జెప్పక యనర్థము చెప్పుచున్నారు ఈవాక్యమునకుజెందిన ప్రకరణమిది:-

"స య ఏషోఽణి మైత దాత్మ్య మిదం సర్వం తత్ సత్యం స ఆత్మా తత్త్వ మసి శ్వేతకేతో ఇతి" (ఛాం. ఉ. 6-8-7.)

ఉద్దాలకుడు తనపుత్రుడగు శ్వేతకేతువునకు నుపదేశించుచున్నాడు.

'పూర్వము వర్ణింపబడిన పరమాత్మ జగత్తున కంతటికి ఆత్మ. అది యత్యంత సూక్ష్మము (అణిమా) ఆకాశము. ప్రకృతి, జీవాత్మ అను నీ మూటికంటెను మిక్కిలి సూక్ష్మము అదియే — ఆత్మయే

సత్యము. ఓ శ్వేతకేతూ! ఆ యాత్మయే సర్వజగత్తునను అంతర్యామియై యున్నది. ఆధారము, అధిష్ఠానము కూడ. అది బ్రహ్మము, సనాతనము, నిర్వికారము, సత్య స్వరూపము, అనంతమును.

ప్రశ్న :- ఈశ్వరుడు జీవాది జగత్తునకు ఆత్మయైనట్లు ఈశ్వరునకు గూడ నేదైన ఆత్మయున్నాదా? లేదా?

ఉత్తరము:- (స ఆత్మా) పరమేశ్వరునకు మఱియొక యాత్మ లేదు. అతనికతడే యాత్మ. ఓ శ్వేతకేతూ! సర్వాత్మయగు నతడే నీకను అంతర్యామియు, నధిష్ఠానమునై యున్నాడు. అనగా - (అర్థాత్ తదన్తర్యామీ తదధిష్ఠాన స్తదాత్మక స్త్వమసీతి ఫలితోఽర్థః తత్సహచరణ అథవా తత్సహచార ఉపాధి ఈ వాక్యమున నెఱుంగ వలయును. ఎట్లన- "యష్టికాం భోజయ, అర్థాత్ యష్టికయా సహచరితం బ్రాహ్మణం భోజయేతి గమ్యతే. తత్రైవ తద్బ్రహ్మ సహచరిత స్త్వమసీ త్యవగన్తవ్యమ్. తథా అహం బ్రహ్మాస్మీత్యత్రాహం బ్రహ్మసహచరితోవా బ్రహ్మస్థోఽస్మీతి విజ్ఞేయోఽర్థః. తాత్స్థ్యోపాధినా యథా మంచాః క్రోశన్తీ త్యత్ర మంచస్థాః క్రోశన్తీతి విజ్ఞాయతే. ఏవం యత్ర యత్రా సంభవ ఆగచ్ఛేత్తత్ర తత్రోపాధినాఽర్థో వేదితవ్యః.

అత్ర న్యాయదర్శనస్య ద్వితీయాధ్యాయస్థం చతుష్షష్టితమం సూత్రం ప్రమాణమస్తి. "సహచరణ స్థాన తాదర్థ్య వృత్తమాన ధారణ సామీప్య యోగ సాధనాధి పత్యేభ్యోబ్రాహ్మణ మంచ కట రాజ సక్తు చందన గంగా శాటకాన్న పురుషే ష్వతద్భావేఽపి తదుపచారః" న్యా.ద. 2-2-64.

(ఏషు దశవిధా సంభవేషు వాక్యార్థేషు దశోపాధయో భవన్తీతి వేద్యమ్.)

పరమేశ్వరుడు నీలో అంతర్యామియై యున్నాడు. అతడు నీకధిష్ఠానము- ఆధారము అతడు నీ కాత్మ యని ఫలితార్థము. 'తత్త్వమసి' వాక్యమున కిదియే యర్థము ఈ వాక్యమున తత్సహచరణోపాధియని కాని, తత్సహచారోపాధియని కాని తెలిసికొన వలయును. అది యెట్లనః- యష్టికను భుజింపజేయుము. ఇట యష్టిక యన కఱ్ఱ. కఱ్ఱను భుజింప

జేయు టెట్లు ? అది భుజింపదు కదా ! కావున కఱ్ఱను పట్టుకొనియున్న బ్రాహ్మణుని భుజింప జేయుమని యర్థము. అట్లే 'తత్త్వమసి' అనగా నీవా బ్రహ్మ సహచరితుడవు-బ్రహ్మతో గూడి యుండు వాడవని తెలియ వగును.

అట్లే 'అహం బ్రహ్మాస్మి' అన్న తావునను నేను బ్రహ్మ సహ చరితుడను - బ్రహ్మతో గలిసి యుండు వాడననియో లేక బ్రహ్మస్థు డను - బ్రహ్మలోనుండు వాడననియో తెలిసికొన వలయునని యర్థము.

'మంచాః క్రోశన్తి' మంచెలు అఱచు చున్నవి. అను తావున మంచస్థ పురుషులు — మంచెమీద నున్నవారు అఱచు చున్నారని తాత్పర్య ఉపాధితో అర్థము గ్రహించునట్లు, శక్యార్థ మసంభవమగు తావులందు ఉపాధి మూలమున అర్థము నెఱుగవలయును. ఇందులకు న్యాయ దర్శన సూత్రము ప్రమాణము.

ఈ సూత్రమున ఉదాహరణముగా నీ క్రింది వాక్యములను గ్రహింపనగును.

(1) యష్టికను భుజింపజేయుము.
(2) మంచెలు అఱచు చున్నవి. (మంచస్థ పురుషులు)
(3) కటమును దెమ్ము - కటమున చాప - చాపనల్లుటకు సాధనము తెమ్ము.
(4) యముడు రాజు, కుబేరుడు రాజు. ఇట యముడు, కుబేరుడు రాజులు కాకపోయినను రాజువలె వ్యవహరించు వ్యక్తులని యర్థము.
(5) మానిక పేఁపిండి.
(6) తులము చందనము.
(7) గంగలో గోవులు మేయుచున్నవి.
(8) చీర నలుపు.
(9) అన్నము ప్రాణము.
(10) ఇతడు గోత్రము.

ఈ వాక్యములందు కొలత బరువు మున్నగు కారణముల వలన

నొక పదము కొండొక విశేషార్థమున ప్రయోగించుట చూడనగును అయా ఉపాధులు కారణములుగ శబ్దము భిన్నార్థము నిచ్చునని దీనింబట్టి తెలియుచున్నది. జీవునియందు సర్వశక్తిమత్వము దోషరహితత్వము మున్నగు బ్రహ్మగుణములు సంభవింపవు. అల్పశక్తిమత్వము, భ్రాన్త్యాది. దోషయుక్తత్వమే జీవునియందు సంభవము.కావున జీవబ్రహ్మ లేకమనుట భ్రాంతియే యగును.

నాలుగవ వాక్యము.— 'అయ మాత్మా బ్రహ్మ'—(మాండూక్యోపనిషత్తు2)

నవీన వేదాంతులీవాక్యము అథర్వవేదమునకు సంబంధించిన దందురు. కాని అథర్వవేదమున ఈ వాక్యము కనిపింపదు. ఇయ్యది మాండూక్యమునందు లభించును. (ఇట్లేనాలుగు వాక్యములు నాలుగు వేదములకు సంబంధించినవిగా-వేదవాక్యములుగా చెప్పుదురు. వేదవాక్యములు కానేకావు. వేదాంతుల కీరహస్యమే తెలియదు.) ఈ వాక్యార్థము స్పష్టమే. విచారశీలురగు పురుషులు తమలో నంతర్యామియై యున్న ఆత్మను ప్రత్యక్షజ్ఞానముతో నెఱింగి "నాయంతంతర్యామియై యున్న ఆత్మయే బ్రహ్మము"అని నుడువుదురు. అనగా పరమాత్మ తమకు ఆత్మగా గుర్తింతురు. జీవుడు తన యుపాస్యదేవుని ప్రత్యక్షముగా దెలిసికొనుటకుగాను ఇది విధాయక వాక్యమనదగును.

"యో ఽసావాదిత్యే పురుషస్సో ఽసావహమ్—"ఇదియజుర్వేదవచనము. నలువదవ యధ్యాయమున ౧౭వ మంత్రమునందలి వాక్యము. అదిత్యే= ప్రాణమునందు, యః అసౌ పురుషః=ఏ పురుషుడు కలడో, సః అసౌ అహం=ఆ పురుషుడను నేనే - జీవాత్మను. ఇట ఆదిత్య శబ్దమునకు ప్రాణము అనియర్థము. సూర్యుడుకాదు. "ఆదిత్యోహవై ప్రాణః"శతపథ బ్రాహ్మణము (జైమినీయ ఉపనిషద్ బ్రాహ్మణము ४-౨౨-౧) అట్లే "ఆదిత్యో హ వై ప్రాణో రయిరేవ చంద్రమాః" ఆదిత్యుడు ప్రాణము. రయి చంద్రుడు నని ప్రశ్నోపనిషత్తు చెప్పుచున్నది. ఈ ప్రమాణముల వలన ప్రాణమున బూర్ణుడై యందు శయనించు ప్రాణప్రేరకుడనగు జీవుడను నేనేయని యర్థము.

"యద్వా పరమేశ్వరోఽభివదతి- హే జీవాః యః అసౌ ఆదిత్యే బాహ్యే సూర్యే కిం వా అంతర్గతే ప్రాణే స అసౌ అహమేవాస్మీతి మాం విత్త".

"ఓ జీవులారా! మీకు లోపల వెలుపల నన్నే గ్రహింపుడు. సూర్యాది స్థూల జగత్తునందు, ఆకాశము, జీవులు మున్నగు సూక్ష్మజగత్తునందును, ఈశ్వరుడనగు నేను పూర్ణుడనై యున్నాను." అని మీరెఱుగుడు. కారణమేమన ఈ మంత్రమునకు దరువాతి "అగ్నేనయ" మున్నగు మంత్రములలో మోక్షముకొఱకు నీశ్వరప్రార్థన వర్ణింపబడియున్నది. అట్లే "ఓం ఖం బ్రహ్మ" పరమేశ్వరుని సర్వోత్తమ నామము ఓమ్మనియు, అతడాకాశమువలె నంతటవ్యాపించియుండువాడనియు జెప్పబడియున్నది. అతడే జీవులకు ఉపాస్యుడు. 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత' (ఛాం ఉ. ३.१४ ०) ఈ వాక్యమునకు తాత్స్థ్యోపాధితో అర్థము గ్రహింపవలయును. 'ఇదం సర్వం జగత్ బ్రహ్మ అర్థాత్ బ్రహ్మస్థమ్. జగత్తంతయు బ్రహ్మము-బ్రహ్మస్థము. 'యద్వా ఇదం యజ్జగదధిష్ఠానం తత్ సర్వం బ్రహ్మైవ. నాత్ర కించిద్ వస్త్వంతరం మిలితమితి విజ్ఞేయమ్. యథేదం సర్వం ఘృతమేవ నేదం తైలాదిభిర్ మిశ్రితమ్ ఇతి.'

లేక ఈ జగత్తున కధిష్ఠానమంతయు బ్రహ్మమే. ఇందు మఱియొక వస్తువేదియు కలిసిలేదు, అని తెలియదగును. ఇదియంతయు ఘృతమే. ఇందు తైలాదులేవియు కలియలేదు, అన్నట్లు. అట్లే జీవుడు శాంతుడై యా బ్రహ్మమునే యుపాసింప వలయును. ఇతరము నుపాసింపరాదు. మఱియు నీ శరీరమున కర్తయు భోక్తయు జీవుడే. ఇతర బుద్ధి మున్నగునవి జడపదార్థములు. అవి జీవుని యధీనమున నుండును. కావున పాప పుణ్యముల నొనర్చువాడు-కర్త జీవుడే కాని యన్యుడు కాడు. బృహదారణ్యకాది ఉపనిషత్తులు, వ్యాస సూత్రములు, వేదాది శాస్త్రములు, నన్నియు నీ సిద్ధాంతమునే యంగీకరించును.

"శ్రోత్రేణ శృణోతి, చక్షుషా పశ్యతి బుద్ధ్యా నిశ్చినోతి, మనసా సంకల్పతి" జీవుడు చెవులతో వినును, నేత్రములతో జూచును, బుద్ధితో

నిశ్చయించును, మనస్సుతో సంకల్పించును, అనియే శాస్త్రములందు ప్రతిపాదింపబడినది.

"అసినా ఛినత్తి శిరః" కత్తితో తల నఱకును. ఇట నఱకువాడు మనుష్యుడు. నఱకుటకు సాధనము ఖడ్గము–కత్తి. నఱకుటకు కర్మ శిరస్సు. ఇట తలను నఱకిన పాపమునకు దండనము మనుష్యునకు లభించును. ఖడ్గమునకు లభింపదు. ఇట్లే శ్రోత్రనేత్రాదులతో పాపపుణ్యములను జేయువాడు జీవుడేకాని యన్యుడుకాదు.

'ఇచ్ఛా ద్వేష ప్రయత్న సుఖదుఃఖ జ్ఞానాన్యాత్మనో లింగమితి' న్యా ౧.౧.౧౦. రాగము, ద్వేషము, ప్రయత్నము, సుఖము, దుఃఖము, జ్ఞానమునను ఆఱు గుణములు జీవాత్మలో నుండునని గౌతమ వ్యాసాదుల నిర్ణయము.

"తయోరన్యః పిప్పలంస్వాద్వత్తి" ఇది ఋగ్వేద (౧–౧౬౪–౨౦) వచనము. ఇందునను జీవుడే సుఖదుఃఖముల ననుభవించువవియు, పాప పుణ్యములకు కర్త యనియు వర్ణింపబడినది

ఇట్లు శాస్త్రములు చెప్పుచుండగా 'జీవుడు అకర్త అభోక్త–కర్త కాడు, భోక్తకాడు, పాపపుణ్య రహితుడు, అనుట ఇంద్రియ లోలురై విషయభోగముల ననుభవించుట యను స్వార్థమును సాధించుకొనుటకాక మఱి యేమగును? ఇందు లేశమాత్రమును సందేహములేదు. ఇది యంతయు నవీనవేదాంతుల మిథ్యావాదమేకాని నేఱుకాదు.

నవీన వేదాంతులు జగత్తుమిథ్య–కల్పితమని యంగీకరింతురు. ఇది వారి యవిద్యాంధకార మహత్వమనక తప్పదు జగత్తు సత్యమేకాని మిథ్య కాదనుటకు ఈ క్రింది ప్రమాణమొక్కటియే చాలును.

"సన్మూలాః సోమ్యేమాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠితాః" (ఛాం. ఉ. ౬.౮.౪) మూలములు – వేరులు సత్యమైన వృక్షమెట్లు అసత్యమగును? జగత్తునకు గారణము పరమేశ్వరుని సామర్థ్యము. అది నిత్యము. పరమాత్ముడు నిత్యుడు కావున నతని సామర్థ్య మెట్లసత్యమగును? ఆ నిత్యసామర్థ్యమువలననే ఈ జగత్తు నిర్మింపబడినది. కావున నీ జగత్తు ఏవిధముగను మిథ్యకాదు.

ఆదావంతేచ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా (మాండూక్యమీద గౌడకారిక ౩౧) ఈ కారికననుసరించి ఆద్యంతములలో లేనిది వర్తమానమునను నుండదు. అనియనుట యయుక్తము. ఈ జగత్తు ఈశ్వరుని సామర్థ్యమున పూర్వమున్నది, ఇప్పుడునున్నది, ముందును నుండును.

ప్రశ్న:— సంయోగమువలన నేర్పడు పదార్థములు సంయోగమునకు పూర్వముండవు. వియోగము తరువాతను నుండవుకదా?

ఉత్త :—లోకమున నున్న సత్పదార్థములకే సంయోగము కలుగును. లేని పదార్థములు పేత్రె సంయుక్తము లెట్లగును? వియోగమునకు తరువాత నా పదార్థములు విడివిడిగా నుండును. అవిభక్త పదార్థములను మరల మరల విభజించుచు పోయినను చివర కతిసూక్ష్మమై మిగిలియుండునేకాని అభావమెన్నడును కాదు. ఇందు సందేహమునకు తావేలేదు.

సంయోగ వియోగములు అనిత్యములుకదా యందురేని యదియు సరికాదు. కారణమేమన వర్తమానమున ననేక పదార్థములు కలిసియే కదా పృథివ్యాది జగత్తు సిద్ధమైనది? పదార్థములలో కలియు స్వభావముండినసే యవికలియును. కలియు స్వభావము లేనివెన్నడును గలియనేరవు. వియోగ గుణము లేని వస్తువులెన్నడువేఱు కానేరవు. కట్లు సంయోగవియోగములు రెండును వస్తు గుణములేకదా? మట్టికణములలో కలియు స్వభావము లేనినాడు మట్టితో కుండచేయుట యెట్లు పొసగును? ఇసుకతో కుండ చేయనగునా? వీలుకాదు. కారణము—కలిసే గుణము లేకుండుటయే. మట్టిలో కలియుటకు, విడివడుటకు దగినయోగ్యత సహజముగనున్నది. అట్టిది యిసుకలోలేదు. అట్లే ఈజగత్తుకు కారణమైన ఈశ్వరసామర్థ్యమందును కలిసి విడివడు స్వభావమున్నదని యెఱుగునది. కావున ఈశ్వర సామర్థ్యము నిత్యమని తేలుచున్నది. అందుగల సంయోగ వియోగాత్మక గుణములును నిత్యములే. అందువలన జగత్తు మిథ్యయని చెప్పువారి కథనము, సిద్ధాంతము రెండును మిథ్యలే—యసత్యములే యనవలయును.

ఇక నాలుగవ విషయము— నవీన వేదాంతులు మోక్షసమయమునసముద్రమున నీటిబిందువులవలె జీవుడుబ్రహ్మమున లయమగువనుట.. రు చెప్పు ఈవిషయముకూడ మిథ్యయే. ఇందులకెన్నియో ప్రమాణము

ఉన్నవి. కాని గ్రంథవిస్తార భయముతో సంక్షేపముగా వ్రాయు చున్నాము.

కఠ, బృహదారణ్యకాది యుపనిషత్తులలో మోక్ష విషయము నిరూపింపబడియున్నది.

'యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ,

బుద్ధిశ్చన విచేష్టతే తామాహుః పరమాం గతిమ్. (కఠ—౨—౩—౧౦)జీవునకు మోక్షము లభించినపుడు పంచ జ్ఞానేంద్రియముల జ్ఞానము మనస్సు—విజ్ఞానముతో బాటు స్థిరమగును నిశ్చయాత్మక వృత్తిరూప బుద్ధి చేష్ట యుడిగి యుండును. శుద్ధజ్ఞాన స్వరూపుడగు జీవుడు పరమాత్మ యందు పరమానంద స్వరూప సుఖముననుభవించుచు నెల్లపుడు నానంద మగ్నుడై యుండును. అదియే పరమగతి మోక్షమనబడును.

ఇట్లే బృహదారణ్యకమున.—

''పరమజ్యోతి రుపసంపద్య స్వేనరూపేణాభి నిష్పద్యతే''పరమ జ్యోతి స్వరూపుడగు పరమేశ్వరుని యత్యంత సమీపతను బొంది(స్వేన రూపేణ) అవిద్యాది దోషములనుండి విడివడి శుద్ధుడై శుద్ధజ్ఞాన స్వరూపుడై స్వసామర్థ్యముగల జీవుడు ముక్తుడగును.

జీవుని యాస్వరూపమే వేదాంత దర్శనమునను నిరూపింపబడినది.

''అభావం బాదరి రాహహ్యేవమ్'' (౪—౪—౧౦)

మోక్షమునందు శరీరము, ఇంద్రియములు జీవునకు నుండవు మనస్సు మాత్రము జీవునితో నుండునని బాదరి ఆచార్యుని మతము.

'భావం జైమినిర్ వికల్పామననాత్' వే.ద. (౪—౪—౧౧)

మోక్షమున మనస్సు ఇంద్రియములు స్వశక్తి స్వరూప శరీర సామర్థ్యమున జీవునితో నుండును. శుద్ధ స్వాభావిక సామర్థ్య యుక్తుడగు జీవుడు మోక్షమునను ఉండునని జైమిని మతము.

వ్యాసమహర్షి—బాదరాయణుని మతము.—

ద్వాదశాహవదుభయవిధం బాదరాయణో౽తః వే.ద.౪—౪—౧౨

మనుష్యుడు మరణించిన తదుపరి(మృతశౌచ నివృత్త్యనంతరము

పంద్రెండవ దినమున సత్రయాగము చేయుటయు, చేయకుండుటయు నంగీకరింపబడినది. ఆదినమున యజ్ఞము చేయుటయు, చేయకుండుటయు జరుగును. యజ్ఞము చేయవచ్చును, చేయకయు నుండవచ్చును. అట్లే మోక్షమున భావము, అభావము నుండవచ్చును. అనగా స్థూల శరీరము అవిద్యాది క్లేశములు పొత్తిగా ఉండవు. కాని జ్ఞానము శుద్ధ స్వశక్తియు జీవునితో నుండునని భావము జన్మమరణాది దుఃఖములను విడిచి జీవుడు సచ్చిదానంద స్వరూపుడగు పరమేశ్వరునితో కలిసియుండి ఆనందము ననుభవించునని బాదరాయణుని—వ్యాసుని మతము

ఇక గౌతమఋషియు నిట్లే వర్ణించుచున్నాడు.

'దుఃఖ జన్మ ప్రవృత్తి దోషమిథ్యాజ్ఞానానా ముత్తరోత్తరాపాయే తదనన్తరాపాయా దపవర్గః' న్యా.ద ౧-౧-౨

'బాధనా లక్షణం దుఃఖమ్' న్యా ద. ౧-౧-౨౧

'తదత్యన్త విమోక్షోఽప వర్గః, న్యా.ద. ౧-౧-౨౨

జడమును చేతనము, చేతనమును జడమనియు నెంచుట మిథ్యాజ్ఞానము. ఒకవస్తువును మఱియొకటిగా నెంచు నీయవిద్యయనేకవిధములు. అది తొలగిననాడు దోషములు, ప్రవృత్తి, జన్మము, దుఃఖము క్రమముగా తొలగిపోవును. దోషములన రాగద్వేషములు. ప్రవృత్తియన విషయాసక్తి. ప్రవృత్తి లేకున్న జన్మముండదు. అది లేనినాడు దుఃఖముండదు. సర్వ దుఃఖములనుండి విడివడి జీవుడు ముక్తుడగును. (౨)

(బాధనా) :- నానావిధ దుఃఖములు నివృత్తములు-పోయినందున జీవుడు మోక్షమున ఈశ్వరునందుండి యెల్లపుడు ఆనందము ననుభవించును ఇదియే మోక్షము.

ఇట్టి ప్రమాణము లెన్నియో జీవుడు మోక్షమున బ్రహ్మమున లయము కాదనియు, బ్రహ్మమునం దత్యంతానందము ననుభవించుచుండుననియు చెప్పుచున్నవి. మఱియొక ప్రమాణము :-

"సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ యో వేద
నిహితం గుహాయాం పరమే వ్యోమన్,
సోఽశ్నుతే సర్వాన్ కామాన్
బ్రహ్మణా సహ విపశ్చితేతి" (తైత్తి. ౧-౧)

సత్యము,జ్ఞానము,అనంతస్వరూపము,అంతర్యామియునగు బ్రహ్మ మును స్వబుద్ధి జ్ఞానమున స్థితమై యున్నదిగా నెఱిగినవాడు- పొందిన జీవుడు, వ్యాపకుడగు పరమేశ్వరునియందు మోక్ష సమయమున స్థిరు డగును. తదుపరి సర్వవిద్యాయుక్తుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు నగు బ్రహ్మము - పరమేశ్వరునితో కలిసియుండి సర్వకామములను బొందును. సర్వ దుఃఖములనుండి విడివడి పరమేశ్వరునితో నెల్లపుడు నానందమున నుండును.

మోక్షసమయమున జీవుడు బ్రహ్మమునందు లీనుడై నశించునను వారి పక్షమున జీవునకు అనిర్మోక్ష ప్రసంగదోషము వాటిల్లును. అట్లే మోక్షసాధనములును నిష్ఫలము లగును. కారణమేమన - సృష్టికి పూర్వము బ్రహ్మము ముక్తము. ఆ బ్రహ్మము అవిద్యాశ్రమ - అజ్ఞానో పాధితో గూడి బద్ధమగును. అట్లే మోక్షమునొందిన చేతనమునకు మరల మరల అవిద్యోపాధి సంగము కలుగును. అందువలన మోక్షము నిత్యము కాజాలదు. అట్లే వివేకాది సాధనముల మూలమున మోక్షమును సంపా దించిన జీవుడు లయమై - నశించిపోవును. కావున సాధనముల వలమే మున్నది ? ముక్తి సుఖమైన ఆనందము ననుభవింపవలసిన జీవుడే యుండడు. అతని నామరూపములే యుండవుకదా ?

ఇంతే కాక జీవబ్రహ్మముల యైక్యము నంగీకరించువారి మతమున బ్రహ్మమే యజ్ఞాని యగును. సృష్టికిపూర్వము బ్రహ్మము జ్ఞానస్వరూప మున శుద్ధముగ నుండును. సృష్టిలో ఆ బ్రహ్మమే అవిద్యాది దోష యుక్తమై దుష్టమగును. ఇయ్యది వేదములకు, ఉపనిషత్తులకు, వేదాం తాది శాస్త్రములకు విరుద్ధము. "శుద్ధ మపాప విద్ధం కవిః" బ్రహ్మము శుద్ధము, పాపరహితము, సర్వజ్ఞము వని యజుర్వేద వాక్యము చెప్పు చున్నది. బ్రహ్మమునందు అజ్ఞానాది దోషము లెన్నడును రాజాలవు. దేశము, కాలము, వస్తువులు ఈశ్వరునకు పరిచ్ఛేదకములు కావు. దేశకాలాదులు ఈశ్వరుని వ్యాపకతకు భంగము కలిగించి యతని వజ్ఞుని చేయజాలవు. భ్రాంతి మున్నగు దోషములు జీవునకు కలుగును. పర మేశ్వరునకు కలుగవు.

ప్రశ్న :- "తత్ సృష్ట్వా తదేవాను ప్రావిశత్"

(తై.ఉ.బ్రి.వ. ౬-౩-౨)

"అనేనాత్మనా జీవేనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి"

(ఛాం. ౬-౩-౨)

ఈ వచనములో 'ఆ బ్రహ్మమే జగత్తు నుత్పన్నము చేసి యందు ప్రవేశించినది'. 'ఇందు జీవాత్మరూపమగు నంతఃకరణమున జేరి నామ రూపములను వ్యాకరింతును. అని యున్నది కదా! దీనింబట్టి ఆ బ్రహ్మమే జీవుడయ్యెను అని తెలియుట లేదా ?

ఉత్తరము:- ఇయ్యది మీరావాక్యములకు జేయు అనర్థము తక్క వేఱేమియు గాదు. పరిపూర్ణము, ఏకరసమునగు బ్రహ్మమునకు ప్రవేశ నిష్క్రమణములు కలుగవు. జీవునకు జ్ఞానము (బుద్ధి శుద్ధమై) కలుగ నంతవఱకు నతడు బ్రహ్మమును బొందలేడు. అతడు బ్రహ్మమును బుద్ధి యందే తెలిసికొనును. అందువలననే బహ్మము నాయందు పవిష్ఠ మయ్యెనని జీవునకు జ్ఞానము కలుగును. ఎప్పుడెప్పు డే యే జీవునకు ఈశ్వరజ్ఞానము కలుగునో అప్పుడప్పు డా యాజీవునకు దనలోనే జ్ఞానము కలుగును. దీనింబట్టి ప్రవేశించువాడు, ఎవనిలో ప్రవేశించునో యతడు వేఱు వేఱు అనుట నిశ్చితము నగుచున్నది.

అట్లే యొకడు ప్రవేశించువాడు, మఱియొక డనుప్రవేశ మొనర్చు వాడు నగుచున్నాడు."శరీరం ప్రవిష్టో జీవః.జీవమను పవిష్ట ఈశ్వరో౽ స్తీతి గమ్యతే" ఇట్టి యర్థము చెప్పినందున యథార్థము బోధ పడును.

"అనేన జీవాత్మనా శరీరం ప్రవిష్టేన సహ తం జీవ మనుప్రవి శ్యాహమీశ్వరః నామరూపే వ్యాకరవాణీ త్యన్వయః"

ఈ వాక్యమున 'అనేన జీవేన సహ' 'ఈ జీవునితోబాటు' అనుటచే నిందలి తృతీయా విభక్తి జీవేశ్వరులు భిన్నులని స్పష్టము చేయుట లేదా ? మఱియు — "ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిష స్వజాతే" ఋ. ౧-౧౬౪-౨౦ అను వి ఋక్కునందు ఒకే శరీరమునందు జీవాత్మయు, పరమాత్మయు, ఇరువురు ఒకరితో నొకరు కలిసియున్నట్లు

ప్రతిపాదింపబడినది. కావున జీవేశ్వరు లిరువురు నొక్కటే యనుట యాటవికుల కథనమగును. ఋషులు, విద్వాంసులు, మునులు దీని నంగీకరింపరు.

ఈశ్వరుడు తన సామర్థ్యమువలన నీ జగత్తును రచియించినాడు. ఇందుకు ప్రమాణము :-

''త్వమస్యపారే రజసో వ్యోమనః స్వభూత్యోజా అవసే ధృషన్మనః
చకృషే భూమిం ప్రతిమానమోజసోఽపః స్వః పరిభూరేష్యా
దివమ్. (౧) (ఋ ౧-౪-౧౩-౧౨)

ఓ పరమేశ్వర ! నీవు (స్వభూత్యా) నీ సామర్థ్యము, (ఓజా) అత్యంత పరాక్రమముతో భూమి, జలము, స్వర్గము, దివము-భూమి మొదలు సూర్యుని వఱకు గల సర్వజగత్తును సృజించితివి. ఈ జగత్తును ధరించి, రక్షించి పాలించుచున్నావు.

"న యస్య ద్యావా పృథివీ అనువ్యచో, న సింధవో రజసో
అన్తమానశుః,
నోత స్వవృష్టిం మదే అస్య యుధ్యత, ఏకోఽన్యచ్చకృషే
విశ్వమానుషక్ (౨) (ఋ ౧-౪-౧౪-౧౪)

ఓ పరమేశ్వర ! ఈ విశ్వమంతయు అసహాయుడవగు నీ యొక నిచే రచియింపబడి ధరింపబడి నీతోనున్నది. అది నీ కంటె భిన్నమే. అది నీ స్వరూపముకాదు. కారణమేమన:- (అన్యద్ విశ్వం స్వస్మాద్భిన్నం త్వం చకృషే కృతవానసి), విశ్వమువేఱు. అది నీ కంటె భిన్నవస్తువుగా రచింపబడినది. నీవు జగత్ స్వరూపుడవుకావు(౨).

''అణోరణీయాన్ మహతో మహీయాన్ ఆత్మాస్య జంతోర్నిహితో
గుహాయామ్,
తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదాత్ మహిమాన
మాత్మనః, (కఠ, ౨-౨౦) (౩)

సూక్ష్మముకంటె సూక్ష్మము, స్థూలముకంటెను స్థూలము నగు పరమాత్మ యీ జీవుని జ్ఞానమున-జీవునిలోపల నున్నది. కాని అభిమాన శూన్యుడు, శోకాది దోషరహితుడు, పరమాత్ముని కృపకు పాత్రుడైన

జీవుడు సర్వాత్ముడగు పరమేశ్వరుని దెలిసికొనును. సర్వవ్యాపకుడు, సర్వాంతర్యామియునగు నా పరమేశ్వరుని మహిమ-సర్వశక్తి మత్వమును వ్యాపకత్వాది గుణములను నతడే యెఱుగగలడు. ఇతరులు గ్రహింప జాలరు.

"నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్,
తమాత్మస్థం యేఽనుపశ్యన్తి ధీరాస్తేషాం శాంతిః శాశ్వతీ నేతరేషామ్. (४) (కఠ. ३-१३)

ప్రకృతి, జీవులు నను నిత్యవస్తువులలో పరమేశ్వరుడు నిత్యుడు, అట్లే చేతనులగు జీవులలో నతడు చేతనుడు, అసంఖ్యాకులగు జీవులలో నుండువాడును, పృథివి మొదలు స్వర్గ పర్యంతముగల పదార్థములను రచించి, తనజ్ఞానముతో సర్వకామములకు వ్యవస్థ నొనర్చువాడు నగు నా పరమేశ్వరుని తమలో ధ్యానముతో తెలిసికొన జీవులు నిరంతర-శాశ్వత సుఖమును బొందుదురు, ఇతరులు పొందరు.

ఇందు పరమేశ్వరుడు ఆత్మస్థుడు-ఆత్మలోనుండువాడని స్పష్టముగా వర్ణింపబడినది. ఇట్లే యుపర్యుక్త వేద, ఉపనిషద్ వాక్యములందు జీవేశ్వరులు వ్యాప్యవ్యాపక, అంతర్యామీ-అంతర్యామ్య సంబంధము గలిగియున్నట్లు స్పష్టముగా వర్ణింపబడియున్నది. కావున జీవేశ్వరులొక్కటియనుట శాస్త్రవిరుద్ధము.

వ్యాససూత్రములు:-

"నేతరోఽనుపపత్తేః" వే. ద. १-१-१६
ఇతరుడగు జీవునివలన జగద్రచన కానేరదు.

"భేద వ్యపదేశాచ్చ" వే.ద. १-१-१७
జీవబ్రహ్మ లిరువురు భిన్నులే.

"ముక్తోపసృప్య వ్యపదేశాత్" వే.ద. १-३-२

ముక్తజీవుడు బ్రహ్మను సమీపించి ఆనందము ననుభవించును. (ఆనందీ భవతి)

"ప్రాణ భృచ్చ" వే.ద. ౧-౩-౪
ప్రాణధారియగు జీవుడు జగత్తునకు కారణముకాడు. కర్తకాడు.
"విశేషణ భేద వ్యపదేశాభ్యాం నేతరౌ" వే. ద. ౧-౨-౨౨.

దివ్యుడు, సర్వజ్ఞుడు నను విశేషణములు కారణముగా భేదము చెప్పబడుటవలన జీవప్రకృతులకంటె పరమాత్మ భిన్నమే.

దీనింబట్టి జీవుడు, ప్రకృతి జగత్తునకు (నిమిత్త) కారణములు కావు. జీవబ్రహ్మములు వేఱుకాని పక్షమున జీవుడు జగత్కారణము కాడని నిషేధింపబడదు జీవబ్రహ్మములు రెండు నేకమగు పక్షమున బ్రహ్మము జగత్కారణమైనట్లు జీవుడు కారణమగును. కావున నిషేధము పొసగదు.

ఇట్టి వ్యాసుని శారీరక సూత్రములను జూచినను జీవుడు బ్రహ్మము రెండు వేఱనియే బోధపడును. జీవబ్రహ్మలు రెండు నొక్కటియనుట సరికాదు. అట్లే నవీన వేదాంతులు పంచీకరణము నొకదానిని కల్పించియున్నారు. అదియును అయుక్తమే. ఛాందోగ్యమున త్రివృత్ కరణమే వర్ణింపబడినది. ఆకాశమును (పంచధా భాగించుట) అయిదు భాగములు చేసి యన్యభూతములతో సంయోగింపజేయ శక్యము కాదు. (ఆకాశము వ్యాపక సూక్ష్మతత్త్వము. దానిని విభజించుటెట్లు?)

నవీన వేదాంత ప్రచారమువలన మనుష్యుల సుఖాదులకెంతయో హానికలిగినది. ఇందుకు కారణము వీరు చేసిన రెండు పెద్దదోషములే. ఒకటి జగత్తు మిథ్య-అసత్యమనుట. రెండవది జీవుడు బ్రహ్మము రెండును ఒక్కటే.- వేఱుకాదు అనుట.

ఈ జగత్తు స్వప్నముతో సమానము.కావున నిది మిథ్యయందురు. వీరి యీ మాట మిథ్య-అసత్యము.

ఏది యింద్రియాదుల మూలమున ఉపలబ్ధమగుచున్నదో, దేనికి కారణము సత్యమో యది మిథ్యయనువారి మాటయే మిథ్యయగును. స్వప్నము-దృష్ట, శ్రుత సంస్కారము వలన గలుగును. ఆ సంస్కారములు ప్రత్యక్షానుభవము వలన గలుగును. అవిలేని నాడు స్వప్నమే కలుగదు

జాగ్రదాది-అవస్థలులేని సర్వజ్ఞుడునగు పరమేశ్వరునకు స్వప్నమెక్కడిది?

జీవుడు బ్రహ్మమగునెడల బ్రహ్మము అసంఖ్యాతమగు సృష్టి చేసినట్లు తాను ఒక దోమనైన సృష్టింపజాలడేల? దీనిబట్టి జగత్తు మిథ్యయనుట, జీవుడే బ్రహ్మమనుట రెండును అసత్యములే. జగత్తు మిథ్యయని యంగీకరించుట వలన లోకోన్నతి, పరస్పరప్రీతి, విద్యాది సుగుణప్రాప్తి కొఱకు పురుషార్థము జరుగదు. దేనియందును శ్రద్ధ యుండదు. అందువలన జగత్తునందు జరుగు నుత్తమ కార్యములు నష్ట భ్రష్టములగును.

జీవ బ్రహ్మైక్యము నంగీకరించుటవలన పరమపురుషార్థమంతయు నశించును. పరమేశ్వరుని యాజ్ఞలను పాలించువారుండరు. స్తుతి ప్రార్థనోపాసనలు జరుగవు. ప్రీతి పూర్తిగా నశించుటవలన మిథ్యాభిమానము, స్వార్థసాధన తత్పరత, అన్యాయాచరణము, పాపమున ప్రవృత్తి, ఇంద్రియాదులతో విషయభోగములందు చిక్కువడుటవలన మిక్కిలి పామరత మున్నగు దోషములతో మానవులు కూడిన వారగుదురు. మానవ జన్మమునకు లక్ష్యములగు ధర్మార్థ కామమోక్షములను పొందుటకు యత్నింపక దుర్గతి పాలగుదురు. విగ్రహారాధన మున్నగు అకార్యములగు వ్యవహారములందు జిక్కి మానవజన్మము నిష్ఫలమగును.

కావున మానవులు లోకమున సద్విద్యాప్రాప్తి మున్నగు ఉత్తమ గుణములను ప్రచార మొనర్పవలయును. సద్వ్యవహారము, పరమార్థశుద్ధి, ఉన్నతి, వేదాది సనాతనగ్రంథ పఠన పాఠనములు, నానావిధ భాషలలో వేదాది సత్యశాస్త్రముల సత్యార్థములను బ్రకటించుట మున్నగు ఉత్తమ కార్యముల నాచరింపవలయును. నిరాకారుడగు పరమేశ్వరు నుపాసించుట, కళాకౌశలాదుల మూలమున స్వదేశ ప్రజల సుఖమునకు దోడ్పడుట, పరస్పర ప్రీతిని వర్ధిల్లజేయుట, దుష్టుల దురాగ్రహుల సాంగత్యమును విడిపింపజేయుట, ఉత్తమోత్తమ స్త్రీ పురుషుల సమావేశముల మూలమున మనుష్యుల హితాహితములను విచారించుట, సత్య

వ్యవహారముల వృద్ధినొందించుట మున్నగు ఉత్తమ కార్యముల నెల్లరు చేయుట కర్తవ్యముగా నెంచవలయును. పరస్పర వైరభావము విడిచి యెల్లరు కలిసి పైన వివరించిన కర్తవ్యములను నెఱవేర్పవలయునని సజ్జనులను ప్రార్థించుచున్నాను. సజ్జను లెల్లరు దీనిని స్వీకరింతురని నాకు బూర్ణ విశ్వాసము కలదు.


ఇట్టి సిద్ధికొఱకు సర్వశక్తిమంతుడు, సర్వజగత్తునకు తండ్రి, తల్లియు, బంధువు, రాజునగు పరమేశ్వరు నత్యంతనమ్రుడనై ప్రార్థించు చున్నాను. మానవుల నెల్లరను పరమేశ్వరు డసన్మార్గమును విడిపింపజేసి సన్మార్గమున నడపించునుగాత! ఆ పరమేశ్వరుడే మనకు పరమ గురువు.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య దయానందస్వామి నిర్మితము, శ్రౌతమార్గానుకూల వాదానువాద సహితమునగు వేదాంతి ధ్వాంత నివారణమునకు—

పండిత శ్రీగోపదేవ్ విరచితానువాదము సమాప్తము.

దయానంద ఉపదేశక
మహావిద్యాలయము
1977-12-2
పింగళ. సం. కార్తీక
బ. ౬ శుక్రవారము

ఆచార్య గోపదేవ్
దయానంద ఉపదేశక మహావిద్యాలయము


గోకరుణానిధి

ఓ౩మ్

భారతీయులు గోవులు మున్నగు పాడి పశువులను పశు ధనముగా నెంచి పోషించుచుండుట లోక విదితము. భారతదేశము కృషి ప్రధానమైన దేశము. అందువలన భారతీయులకు పాడి, పంట ముఖ్యములు. వరి పంట పశువులమీద ఆధారపడియున్నదని యెవ్వ రెఱుగరు ? అట్టి యీదేశమునందు పాడి కనువగు పశువులు నిత్యము వేలకొలది నిర్దాక్షిణ్యముగ తమ పొట్టలను నింపుకొనుటకు వధ్యశాల లందు వధింపబడుట మిక్కిలి శోచనీయము. విదేశీయుల పరిపాలనలో నున్నంతకాల మీ పశువధ యెట్లో భారతీయులు సహింపక తప్పినది కాదు. కాని, భారతము స్వతంత్రతను సంపాదించుకొని మూడు దశాబ్దములు గడచినవి. స్వరాజ్యము వచ్చినదియే తడవుగా నీదేశమున పాడి పశువుల వధ - ముఖ్యముగా గోవధయైనను నిషేధింపబడునని కలలు గంటిమి. జాతిపిత యనిపించుకొనబడు గాంధి మహాత్ముడు కూడ స్వరాజ్యాందోళన సమయమున స్వరాజ్యము లభింపగానే భారతదేశమున ప్రప్రథమమున గోవధ నిషేధింపబడ గలదని యెన్నియో పర్యాయములు నుడివియున్నాడు.

శ్రీమద్దయానందమహర్షి ఆంగ్లేయ పరిపాలన సమయముననే గోవధను నిషేధింపజేయుటకై యెన్నియో విధముల బ్రయత్నించి యున్నాడు. ఎవరెన్ని విధముల యత్నించినను స్వరాజ్యమువచ్చిన తరువాత నేటికి కూడ గోవధ నిషేధింపబడకుండుట శాసకుల మహాపరాధమునక తప్పదు. నేడు దేశమునం దంతట గోవధ నిషేధింపబడ వలయునను ఆందోళన ప్రబలమైనది. ఈ విషయమున వినోబాజీ యిటీవల నిరశన వ్రతము పూనుటయు అందరెరిగినదే.

ఇట్టి సమయమున గోసంరక్షణ విషయమును గూర్చి శ్రీమద్దయానందమహర్షి యభిప్రాయములను ప్రజలు గుర్తించుట యెంతయు నవసరము. గుర్తించి వారి శక్తి కొలది గోసంరక్షణ కొఱకు దీక్ష వహింతురు గాక ! ఈ యభిప్రాయముతో నీ చిన్న పొత్తమును ప్రజల కందించుచున్నాము. - గోపదేవ్

ఓ౩మ్

భూమిక

"ఓం ఇంద్రో విశ్వస్య రాజతి, శన్నో అస్తు
ద్విపదే శం చతుష్పదే." యజు ౩౬. ౮,

"తనోతు సర్వేశ్వర ఉత్తమం బలం
గవాది రక్షం వివిధం దయేరితః
అశేష విఘ్నాని నిహత్య నః ప్రభుః
సహాయకారీ విదధాతు గోహితమ్"

"యో గోసుఖం సమ్యగుశన్తి ధీరాః
తే ధర్మజం సౌఖ్య మథా దదన్తే,
క్రూరా నరాః పాపరతా నయన్తి
ప్రజ్ఞా విహీనాః పశుహింసకాస్తత్."

ఈశ్వరుని గుణకర్మ స్వభావములు, అభిప్రాయము, సృష్టిక్రమము, ప్రత్యక్షాది ప్రమాణములు, ఆప్తుల యాచారములు నెరిగి వానికి అనుకూలంగా జీవితము నడుపుకొను విద్వాంసులు ధన్యులు. వారే లోకానికి సుఖము చేకూర్చగలరు. ఇందుకు విరుద్ధంగా నడుచుకొని స్వార్థులు, దయాహీనులునై లోకమునకు దుఃఖాలు కలిగించువారు శోచనీయులు. తమకు హాని కలిగినను నది సహించి యితరుల కుపకారము చేయుటకు తనువు, మనస్సు, ధనము నుపయోగించువారు పుణ్యవంతులు, ప్రశంసనీయులు.

తమసుఖముతో సంతసించి యితరుల సుఖమును జెరుపువాడు నిందనీయుడు. లోకంలో సుఖదుఃఖాలను అంగీకరించని మనుజుడుండునా ? గొంతుకోసిన దుఃఖము కలుగుననియు, రక్షణలో సుఖమున్నదనియు తెలియని వాడెవడు? లాభం కలిగినపుడు, సుఖం కలిగినపుడు మనుజులు ప్రసన్నులగుదురని తెలిసియు నిరపరాధులగు ప్రాణుల కుత్తుక లుత్తరించి వాని మాంసముతో తన పోషణ జేసికొనుటను నిందించని సత్పురుషు లెవరుందురు ? మను జులు దయామయులై, స్వార్థమును త్యజించి యెల్లప్పుడును నెల్లర కుపకారము చేయుచుండుటకు, స్వార్థపరులై దయాపాత్రములగు ఆవులు మున్నగు పశువు లను నాశనం చేయకుండునట్లును, గోవు మున్నగు పశువుల వలన లభించు పాలు మున్నగు పదార్థములను బొందియు, వాని వలన కృషి మున్నగు కార్యములను నిర్వర్తించుటలో సహాయమును బొందియు సుఖశాంతుల ననుభవించునట్లును పరమ కృపాళువగు పరమేశ్వరు డనుగ్రహించుగాక.

ఈ గ్రంథములో నేనెన్నో చోట్ల మనువును ననుసరించిన బుద్ధిమంతులు వారిని గ్రంథతాత్పర్యానుకూలంగా పరిశీలించగలరు గాక ! వ్యాకృతాత్పర్య మును గ్రహించి దాని కనుకూలంగా గ్రంథ వచనముల నన్వయించుటయే సార్థక పద్ధతియని నా యాశ. గోవులు మున్నగు పశువులు యథాశక్తి రక్షింపబడవలయునని యుద్దేశించి యీ గ్రంథము వ్రాయబడినది. గోవులు మున్నగు పశువులను రక్షించినందున నేయి, పాలు సమృద్ధిగా దొరక గలవు. కృషి యెక్కువ కాగలదు. ధాన్యవృద్ధి యగును. పరమాత్ముడు నా యీ యభీష్టము నెరవేరున ట్లనుగ్రహించుగాక !

ఓ౩మ్

గోకరుణానిధి

సర్వ సమర్థుడగు జగదీశ్వరు డీ సృష్టియందే యే వస్తువు నుత్పన్నము జేసియున్నాడో యవియన్నియు ప్రయోజనంలేనివిగా పుట్టింపలేదు. ఒకొక్కక్క వస్తు వనేక ప్రయోజనములకొఱకు [illegible]. అందువలన వానినుండి యా యా ప్రయోజనములను బొందుటయే న్యాయము. [illegible] రీతంగా వాని నుపయోగించుట యన్యాయమగును. [illegible] ములు రచింపబడినవో వానితో నాపనులు పూర్తిగ [illegible] కాని మధ్యలోనే వానిని చెడగొట్టుకొనరాదు. అట్లు చెడగొట్టుకొనుట సత్పురుషుల దృష్టిలో [illegible] యాలోచింతుమేని గోవు మొదలగు పశువుల [illegible] కర్మల నభివృద్ధి [illegible] కలుగునని తెలియగలదు. [illegible] యెఱిగిన విషయములు నిరుపయోగము [illegible].

ఒకొక్కక్క ఆవు తక్కువలో తక్కువ రెండు సేర్లు, ఎక్కువలో నెక్కువ ఇరువది సేరులు పాలు ఇచ్చును. కాగా సగటున పదునొకండు సేర్ల పాలు ప్రతియావు ఇయ్యగలదని లెక్కింప నగును. ఇట్లే యొక యావు కనీసము ఆరుమాసాలును, ఎక్కువలో నెక్కువ ౧౮ మాసములును పాలిచ్చును. కాబట్టి సగటున పండ్రెండు నెలలు ప్రతియావు పాలిచ్చునని లెక్కింప వచ్చును. ఇట్లొక యావు పండ్రెండు నెలలలోను [illegible] మణుగుల పాలియ్యగలదని తేలుచున్నది. ఈ పాలన్నియు [illegible] ఛటాకు బియ్యము, ఒకటిన్నర ఛటాకు [illegible] యొకొక్కక్క మనుష్యునకు రెండుసేర్ల పాయసము [illegible]

నకో ౧౯౮౦ మంది మనుజులు సంతృప్తిగా భోజనము చేయగలరు. ఒక్కమనుజుడు సగటున రెండుసేర్ల పాయసం కంటె నెక్కువ తిన జాలడు. ఒక్కొక్క యావు సగటున ౧౮ మాట్లు ఈనగలదు. ఈలెక్క ననుసరించి ఒక్కసారి యీనిన ఆవువలన లభించెడి పాలతో ౧౯౮౦ మంది మనుజులు ఒక్కమాట తృప్తినొందగలరు. పదునెనిమిది పర్యాయములలోను కలిసి ౨౫౭౪౦ మంది మనుజులు ఒకమాటు భోజనముచేసి తృప్తిపడగలరు.

ఆవు తనజీవితంలో ఆరు పెయ్యలు, ఏడు కోడెల నీను నను కొనుడు. అందులో నొకటి చచ్చిపోయినను, ఆడు పెయ్యలు ఆరు కోడెలు మిగులును. పై లెక్కప్రకారం ఆ యారు పెయ్యలు పెద్దవై పాలిచ్చిన ఆ పాలతో ౧౫౪౪౪౦ ఒక లక్ష యేబదినాలుగు వేల నాలుగువందల నలువది మంది కొకసారి తృప్తిగ భోజనం చేకూరును. ఇక మిగిలిన ఆరు కోడెలలో ప్రతి జతతోను సాలుకు రెండు సారులు వ్యవసాయం చేసిన, దాని ఫలంగా రెండు వందల మణుగుల (౨౦౦) ధాన్యముత్పన్నము కాగలదు. ఇట్లు మూడు జతలతోను వ్యవసాయం చేసినందువలన (౬౦౦) ఆరు వందల మణుగుల ధాన్యము లభించును. ఆ కోడెలు ఎనిమిది సంవత్సరములు కనీసం వ్యవసాయానికి పనికి వచ్చినను (౪౮౦౦) నాలుగువేల యెనిమిది వందల మణుగుల ధాన్యము నుత్పన్నంచేయుటకు తోడ్పడగల వన్నమాట. ఆ ధాన్యముతో (౨౫౬౦౦౦) రెండు లక్షల యేబది యారు వేల మంది మనుజు లొకపూట తృప్తిగ భోజనము చేయవచ్చును. ఇట్లు ఒక్కయావు, దాని సంతానము వలన కలుగు పాలు, ధాన్యము ద్వారా (౪౧౦౪౪౦) నాలుగు లక్షల పదివేల నాలుగు వందల నలువది మంది యొక పూట భోజనముచేసి సుఖపడగలరని తేలుచున్నది. ఆ యావుకు కలిగిన పెయ్యల సంతానము, వానివలన కలుగు ప్రయోజనమును మనము లెంచనా వేయగలుగుదుమేని యెంతమంది జనుల కవి యుపకారకములై

సుఖము నిచ్చుచున్నవో యాలోచింపుడు. అసంఖ్య జనులకు సుఖము చేకూర్చుచున్నవని చెప్పిన నతిశయోక్తి యుండదు. అట్టి యావు నొక దానిని జంపి దాని మాంసముతో జనులను-మాంసాహారులను తృప్తిపరుప నెంచెదమేని సుమారు ఎనుబది మంది జనులొక్కసారి తృప్తిపడగలుగుదురు. ఇంతటి తుచ్ఛలాభం కొఱకు వేలాది పశువులను నిత్యం చంపి లక్షలాది మనుజులకు లభించు సుఖమును చెడగొట్టి హానిని కలిగించుట యెంతటి మహాపాపమో యాలోచింపుడు.

ఆవుల కంటె గేదెలు కొంచెమెక్కువ పాల నీయగలవు. కాని గేదె పాలకంటె ఆవుపాలు స్వాస్థ్యకరము. ఎద్దుల కంటె దున్నపోతులు వ్యవసాయమున తక్కువ ప్రయోజనకరములు. ఆవుపాలు మిక్కిలి స్వాస్థ్యకరములు, గుణకారకములు కావున ప్రాచీన కాలమునుండి యార్యులు గోవులను సర్వోత్తమములుగా నెంచుచున్నారు.

ఒంటెలు గోవులకంటెను, గేదెలకంటెను నెక్కువ పాల నిచ్చును. కాని ఆవు పాలవలె నవి గుణకారకములు కావు. ఒంటెలు భారము మోయుటకు బాగుగా నుపయోగించును; త్వరగా నడువగలవు.

ఇక మేకలు సగటున ఒక్కొక్కటి ఒక్క కానుపుకు తొమ్మిది మణుగుల పాలిచ్చును. ఆ పాలతో (౧౮౦) నూట యెనుబది మంది యొకపూట తృప్తిపడగలరు. ఒక మేక సంవత్సరానికి రెండు సారులు పిల్లల బెట్టును. అందువలన రెండు కానుపులలోను ఇచ్చుపాలతో (౩౬౦) మూడు వందల యరువది మంది తృప్తి పడవచ్చునన్నమాట. మేకల సగటు కానుపులు ఆరు. అందువలన నొక మేక తన జీవితములో (౨౧౬౦) రెండు వేల నూట యరువది మంది యొకమాటు తృప్తిపడగలిగినన్ని పాలనీయగలదని సిద్ధమగుచున్నది. ఒక మేక సగటున తన జీవితంలో నిరువదిరెండు పిల్లల నీనును. వానిలో పన్రెండు మేకలయిన

సత్యసంధ వాలిపాలతో (౨౫౯౦౦) నిరువది యైదు వేల తొమ్మిదివందల యాబదిరెండు మనుజులు తృప్తిపడగలరు. ఇక దాని తరతరములను లెక్కించినచో నసంఖ్యాకులగు జనులు దానిపాలతో తృప్తినంది సుఖపడ గలరు. కోతకు మేకలు ననేక విధముల నుపయోగించును. బరువులు మోయవచ్చును. వాని యున్ని వస్త్రముల కుపయోగించును. ఇట్లే గొఱ్ఱెల వలనను ప్రయోజన మూహింపనగును. మేకపాలకంటె గొఱ్ఱెపాలు బల కరములు. కేవల మాంసమునకై చంపరాదు. ఇట్లే యుష్ట్ర పాలిచ్చు జంతువుల వలన ప్రయోజనము లనేకము లూహింపనగును. ఒంటెలవలన భారవహ నాది కార్యములు నెరవేరునట్టి సుఖములు. ఏనుగులు మున్నగు పశువుల వలనను మనుజుల కనేక విధ ప్రయోజనములు సిద్ధించును. మఱియు పందులు, కుక్కలు, కోళ్ళు వీనియన్నిటి వలనను ప్రయోజనము లున్నవి. ఎవరైనను తోడేళ్ళతోను, నెమళ్ళతోను, సింహములు మున్నగు క్రూర జంతువులతోను స్నేహము చేయించుకొనినచో మఱియొక విధముననో లాభము పొందుట కవకాశ మేర్పడవచ్చును. వీని పాలన సమయానుకూలముగ వీలును బట్టి చేయవచ్చును. కాని ప్రస్తుతము మిక్కిలిగా నుపకరించు గోవులను రక్షించుట యొక్కటియే ముఖ్యము. రెండు విధముల మనుజుల రక్షణ జరుగును. అన్న పానముల ద్వారా నొకవిధమునను, ఆచ్ఛాదనము ద్వారా రెండవ విధమునను. అన్నపానములు లేకున్న ప్రాణులు జీవింపనేరవు. విద్యాబుద్ధులు, సుఖము, పురుషార్థము నన్నియు జీవించిన మీదట సిద్ధించును. ఆచ్ఛాదనమునకు వస్త్రములు, కంబళ్ళు మున్నగునవి లేకున్న జనులనేక విధములగు కష్టములకు లోనగుదురు.

పశువులు సారంలేని గడ్డి గాదము, ఆకు అలములు తిని బ్రతుకును. సారవంతములగు పాలు నేయి మున్నగు రత్నముల నుత్పన్నము చేయును. నాగలితో పొలము దున్నుటకు, బండ్లు నీడ్చి బరువులు మోయుటకు ననేక విధముల నుపయోగించి ధాన్యము మున్నగు పదార్థముల నుత్పన్నము

చేయుటకు దోడ్పడును. వానిద్వారా బుద్ధి, బలము, పరాక్రమము, ఆరోగ్యము సంపాదింప గలుగుచున్నాము. పుత్ర పుత్రికలవలె, మిత్రముల బోలి మనుజులను పశువులు ప్రేమించును. వానిని మనమెక్కడ బంధించిన నక్కడ కదలక మెదలక పడియుండును. పారద్రోలిన దూరముగా బోవును. ఎటు నడిపిన నటు నడచును. పిలిచిన సమీపమున జేరును. పులి, సింహము, మున్నగు క్రూర జంతువులు వానిని చంపవచ్చిన నవి తమ్ము పాలించు వారి చెంతజేరి రక్షణను యాచించును. వారు తమ్ము రక్షింతురని విశ్వసించును. పశువులు చనిపోయిన పిదప వాని చర్మము మన పాదములను కంటకముల నుండి తప్పించుట కుపయోగపడు పాదరక్షలు (చెప్పులు) చేసికొనుట కుపయోగించును. అడవులలో మేసి సాయంతన సమయమున పాలించువారి యింటికడ జేరి మధురములైన క్షీరముల నిచ్చును. పాలించువారిని రక్షించుటకు పశువులు తమ సంపద నంతటిని వినియోగించును. ఇట్టి శుభగుణ సంపన్నములగు పశువులను నిర్దయతో కుత్తుకలు త్తరించి తమ పొట్ట నింపుకొనుచు ప్రపంచమునకు హానిని గలిగించు మహాపాపుల కంటె నెక్కుడు విశ్వాసఘాతకు లెవరుందురు? అనుపకారులు, హింసకులు, పాపులు కాక వారేమగుదురు?

అందు వలననే యజుర్వేదమునందు ప్రథమ మంత్రమునందే పరమాత్మ యిట్లు ఆజ్ఞాపించి యున్నాడు. (అఘ్న్యా యజమానస్య పశూన్ పాహి) 'ఓ మానవులారా! మీ రీ పశువులనెన్నడు చంపకుడు. యజమానుని (ఇతరులకు సుఖము కలిగించువాని) పశువులను రక్షించుడు. అందు వలన మీరు కూడ బాగుగ రక్షింపబడుదురు.' మరియు నిందువలననే బ్రహ్మ మొదలు నేటి వరకు ఆర్యులు పశువులను హింసించుట పాపము, అధర్మమని యెంచుచున్నారు. పశువులను రక్షించుట వలన అన్నము ప్రియముకాదు. పాలు, పెరుగు ఎక్కువగా నున్నపుడు దరిద్రులకు కూడ నవి లభింపగలవు. పాలు, పెరుగు, నేయి తినుటకు లభించినపుడు

అన్నము ఎక్కువగా తినవలసిన యవసరముండదు. అన్నము తక్కువ తిందురేని మలము తక్కువగును. అందువలన దుర్గంధము తక్కువగును. కాగా వాయువు, వర్షజలము శుద్ధమగును. అందువలన రోగములు తక్కువగును. సుఖ మెక్కు డగును.

పశు నాశమువలన ప్రజలకు, రాజులకు నాశము కలుగును.పశువులు తక్కువయినపుడు పాలు మున్నగు పదార్థములు తగ్గిపోవును. కృషికూడ తగ్గిపోవును. భారతదేశంలో ఏడు వందల సంవత్సరాలకు పూర్వము పాలు, పెరుగు మున్నగు పదార్థము లెంత విలువకు దొరుకుచుండెడివో యిప్పుడవి పది రెట్ల విలువకును లభించుటలేదు. ఈ యేడెనిమిది వందల సంవత్సరాలకు పూర్వ మిక్కడ పశువులను జంపి వాని మాంసము దిను వారు విదేశములనుండి వచ్చి నివసింప మొదలిడిరి. వా రీ పశువుల మాంసము, ఎముకలు కూడ వదలక తినుచుండ పశువుల వలన లభింప వలసిన పాలు, పెరుగు, ఘృతము లెక్కడినుండి వచ్చును ! (నష్టేమూలే నైవ పత్రం న పుష్పమ్) మూలం నశించితే ఆకులు పువ్వులు నెటనుండి లభింపగలవు ?

ఓ మాంస భక్షకులారా ! కొన్నినాళ్ళకు తరువాత పశువులన్నియు మీ వాతంబడి నశించిన మీదట మనుజులనైన బ్రతుకనిత్తురా? లేక వారిని గూడ తిన నారంభింతురా ?

ఓ పరమేశ్వరా ! అపరాధమొకింతయు జేయని యీ పశువులిట్లు జంపబడుచుండ నేల యుపేక్షించుచున్నావు? వానిపై నీకు దయగలుగదా ? నోరులేని యీ పశువులమొర యేల యాలకింపవు ? ఈ మాంసాహారుల హృదయముల నుండి నిష్ఠురత, కఠోరత, స్వార్థపరత, మూర్ఖత మున్నగు దుర్గుణములను దూరమేల యొనరింపవు? వీరీ దుష్కర్మల నుండి ముక్తి లెన్నడగుదురు ?

సమీక్ష

హింసక - రక్షక సంవాదము

హింసకుడు :— భగవంతు డీపశువులు మున్నగు సృష్టి నంతటిని మనుజుల కొఱకే చేసినాడు. మనుజులను తనయెడ భక్తి నొనరించుటకు సృష్టించినాడు. కావున మానవులు పశువులను చంపి తినిన దోషమేమి ?

రక్షకుడు :— సోదరా ? నీ శరీర మే భగవంతుడు పుట్టించెనో, యాతడు కాదా యీ జంతువుల శరీరములను నిర్మించినది ? ఈ పశువు లన్నిటిని మీ యాహారమునకై సృష్టించినాడందురేని మిమ్ములను మాంసాహారి జంతువుల కొఱకై సృష్టించినాడని యనవలసివచ్చును. నీకు పశువుల మాంసము రుచికరమై దానిని తిన వలయునని కోరిక గలుగునట్లు మాంసాహారి క్రూర పశు పక్షులకును నీమాంసము దినవలయునను బుద్ధి పుట్టును. అందువలన మానవులు క్రూర పశువుల నిమిత్తము సృష్టింపబడినారని యంగీకరింతువా ?

హిం :— మానవుల దంతనిర్మాణము జూచిన తప్పక వారు మాంసము తినవలయునని తోచును. లేకున్న క్రూర జంతువుల కున్నట్లు కోరలు మనుజుల కేల యుండును?

ర :— వ్యాఘ్రాది క్రూర జంతువుల దంతములతో నీ దంతములను బోల్చి నీ వాదమును నిలబెట్టుచున్నావు. అటులయిన నీకును ఆ జంతువలకును భేదములేదా ? నీవు మనుష్యజాతికి చెందిన వాడవు. అవి పశుజాతి. నీకు రెండు కాళ్ళు, వానికి నాలుగు కాళ్ళు. నీవు విద్యావంతుడవై సత్యాసత్యములను వివేకింప గలుగుదువు. అవి యట్లు చేయజాలవు. దంతముల దృష్టాంతముతో నీవు మాంసాహారివి కాదలచుటయు సరికాదు. నీదంతములు

కోతుల దంతములు వలె నుండును గదా ? వాని వలె నీవును శాకాహారి వేల కారాదు ? కోతుల దంతాలు సింహాదులకువలె నున్నను నవి మాంసాహారమును గ్రహింపవు. కోతుల యాకృతి మనుష్యాకృతిని బోలి యుండును. కాబట్టి మానవుడవు నీవు కోతివలె మాంసము నేల వర్జింపవు? మానవులు తమ్ము తాము కోతులతో బోల్చుకొని వాని వలె మాంసాహారమును వర్జించుట యెంతయు యుక్తము.

హిం :- మాంసాహారులయిన మనుజులు, పశువులు, బలము గలిగి యుందురు. మాంసము తినకున్న బలము కలుగదు. అందువలన మాంసము తినుటయే మంచిది.

ర :- మూర్ఖుల మాటలు నమ్మి యిట్లేల కొంచెమైనను ఆలోచింపవు ? సింహము మాంసాహారి. అడవి దున్న మాంసము తినదు. సింహ మెన్నదేని మానవ సముదాయముచే నాక్రమింపబడు నేని యది యొకరి నిద్దరను చంప గలుగుతుంది. మానవుడు దాని నొకటి రెండు గుండ్ల దెబ్బతో చంపగలుగును. అడవి దున్న మనుజులచే ముట్టడివేయబడి యనేకులను చంపును. మనుజులు దానిని పెక్కు గుండ్లు కాల్చియు చంపజాలక పోవుదురు. ఎన్నియో బల్లెపు పోటుల నది సహించును. ఈటెల దెబ్బల కది లొంగదు. సింహముకూడ దాని నెదిరింప జాలదు. ప్రత్యక్షంగా నీవు తెలిసికొన గోరుదువేని యొక మాంసాహారిని పాలు, పెరుగు తిని బ్రతుకు మనుజునితో పోరాడించి చూడుము. ఎవరు బలవంతులో నీకు తెలియ గలదు. ఏ యే పదార్థములలో నే యే గుణము లెంత పరిమాణములో నున్నవో పరీక్షించి తెలిసి కొనదగినవి. సాధారణ బుద్ధితో చూచినను నీవు చెప్పునది సరికాదు. తోలు దినిన బలమా? రసము ననుభవించిన బలమా? కొంచెమాలోచింపుము. మాంసము తోలు వంటిది. పాలు, పెరుగు, నేయి మున్నగు పదార్థములు రసతుల్యములు. వానిని యుక్తిపూర్వకముగా తిను

వారికి మిక్కిలి బలము కలుగ జేయగలవు. ఇంతే కాక మాంసాహారము ఎక్కువ వ్యయకరము; హానికారకము. అన్యాయము, అధర్మము, దుష్ట కర్మ జ్ఞానమని నీ కేల దోచదు ?

హిం :- ఏదేశంలో తినుటకు మాంసం తక్క మరియొక పదార్థము లభింపదో అక్కడ మాంసం దినుటలో దోస ముండదు. ఇట్లే యాపత్కాలంలోను, రోగాలను బోగొట్టు కొనుటకును మాంసం తినుటలో దోస మేముండును ?

ర :- ఈ నీ చెప్పు మాటల కర్థము లేదు. మానవులుండు చోట భూమి లేకుండదు. భూమి యున్నచోట కాయలు, కసరులు, దుంపలు, పండ్లు నుండక పోవు. కృషి, వ్యవసాయంద్వారా కాయలు ధాన్యాలు కలిగించుకొనవచ్చు. ఇవి యేమియు నుండని చోట మనుష్యు లుండజాలరు. ఆపత్కాలంలోను నితరోపాయములతో నిర్వాహం చేయవచ్చు. మాంసం తిననివారు ఆపత్తులలో నిర్వహణ చేయుట లేదా ? మాంసం దినకయే యన్యరీతులతో రోగములు నివారించు కొనవచ్చు. అందువలన మాంసం దినుట మంచిది కాదు.

హిం :- మాంసం దినకపోయినచో పశువులింతగా వృద్ధియగు చున్నవి కదా ? వీని కన్నిటికి నివసించుటకు పృథివి చాలదు. అందువలననే పరమేశ్వరుడు వాని నెక్కువ సంఖ్యలో పుట్టించుచున్నాడు. మాంస మెందుకు తినరాదు ?

ర :- వహ్వారే ? నీ బుద్ధి నేమనవలెనో తెలియకున్నది. మాంసం తిని తిని నీ కిట్టి బుద్ధి విపర్యాసం కలిగియుండ వచ్చును. మనుష్య మాంస మెవ్వరు దినరు గదా ? మనుష్యులు భూమి పట్టకుంత నేల వారి సంఖ్య పెరుగలేదు ? పశువుల సంఖ్య యెక్కువగుటకు కారణము నీవూహించినది

కాదు. మనుజుల రక్షణకు ఎక్కువ సంఖ్యలలో పశువు లవసరము. అందు వలన నవి యెక్కువ సంఖ్యలో నుత్పన్నములగుచున్నవి.

హిం :_ మీరు చెప్పిన సమాధానము లన్నియు వ్యావహారికములు. పశువులను చంపి మాంసము తినినందున నధర్మ మొండును కనిపింపదు. ఒకవేళ యట్టిది యున్నచో మీకుండు నేమో. మీ మతంలో పశువుల మాంసము తినరాదని నిషేధమున్నది. అందువలన మీరు తినకుందురు గాక. మా మతంలో నట్టి నిషేధములేదు. మేము మాంసము తినినను మాకు అధర్మము కాదు.

ర :_ ధర్మాధర్మములు వ్యావహారికములు కాక మరియేమి ? వ్యవహారంలో లేని ధర్మాధర్మము లెక్కడ నుండును ? వ్యవహారముచే నితరులకు హాని కలుగునో యది యధర్మము. ఏ వ్యవహారమువలన నితరులకు ఉపకారము కలుగునో యదియే ధర్మము. అందునలన లక్షలాది మానవులకు లాభము చేకూర్చు పశువులను చంపి వాని మాంసముతినుట యధర్మము. వానిని రక్షించుట ధర్మముకాక వేరే ధర్మము లెటులుండును? చౌర్యము, జారత్వము అధర్మము లనుటకు కారణమేమి ? వానివలన నితరులకు హాని కలుగుననియే కదా? అందువలన హాని కలిగించు కార్యము అధర్మము; లాభము కలిగించునది ధర్మము, అనుట నిశ్చితము. దొంగతనము, జారత్వమువలన మనుజులకు హాని కలుగుచున్నది. అందువలన నవి యధర్మము లైనపుడు పశువులను జంపి తినుటవలన వేలాది మనుజులకు హాని కలుగుచున్నది కదా ? అధర్మమేల కాదు ? మహాపాపమేల కాదు ? మాంసాహారులలో దయ, సత్యము, శౌచము మున్నగు నుత్తమ గుణము లుండనేరవు. వారు స్వార్థపరులై సదా యితరులకు హాని చేకూర్చుటలో తత్పరులై యందురు. బాగుగ బలిసిన పశువులను చూడగానే మాంసాహారికి దానిని చంపి తినవలయునని కోరిక గలుగును. మాంసాహారి

కాని వాడు హృష్ట, పుష్ట, పశువును జూచియెంతయు ప్రసన్నుడగును. మాంసాహారియగు సింహము ఇతర ప్రాణులను హింసించి తినునేకాని దేనికిని ఉపకారము జేయదు. అట్లే మాంసాహారియైన మనుజుడును వర్తించును. కాబట్టి మాంసము తినుట మానవునకు తగదు.

హిం :- మంచిది; అటులయిన పశువులవలన ప్రయోజనమున్నంత వరకు వాని నుపయోగించుకొని యనంతరము వానిని చంపి కానీ, అవి స్వయముగా చచ్చినపుడు కానీ వాని మాంసము తినవచ్చును గదా ? దాని వలన దోషమేముండును ?

ర :- ఉపయోగమున్నంత వరకు రక్షించి యనంతరము వృద్ధావస్థలో మాతా పితరులను చంపి వారి మాంసము తినుట యెంత దోషమో యంతే దోషము పశువుల విషయములోను కలుగునని యెంచవలయును. పశువులు చచ్చిపోయిన తరువాత కూడ వాని మాంసము తినరాదు. మాంస మెప్పుడు తినినప్పటికి మాంసాహారి యగుటలో భేదముండదు. అందు వలన నెన్నడును మాంసము తినరాదు.

హిం :- అరణ్యములో నుండి యెవరికిని నుపకరింపక హాని గలిగించు పశుపక్షుల మాంసము తినవచ్చునా ?

ర :- తినరాదు. ఆటవిక జంతువులును ఉపకరింపగలవు. పందులు, కోళ్ళు మున్నగునవి యశుద్ధవస్తువులను తిని భూమిని శుద్ధి చేయును. మయూరము లున్నచోట సర్పములుండవు. ఈ పనులుపకారములు కావా? ఆటవిక జంతువులనుకూడ వశపరచుకొని వానివలన లాభము పొందవచ్చును. అందువలననే జంతువుల మాంసమును తినరాదు. అట్టియెడ పాలిచ్చి మనలను పోషించు పశువులు మాతాపితరులతో సమానములు కావా ? ఈశ్వర సృష్టిని పరిశీలించినపుడు పశువులు, పక్షులు అధిక సంఖ్యలో నుండుటయే కళ్యాణకరమని తోచును. మానవులు తినదగిన

పదార్థములకంటె లోకమున పశు పక్ష్యాదులకు కావలసిన గడ్డి మున్నగు పదార్థములు మిక్కిలిగా నున్నవి. వృక్షాదులు మనుష్య సహాయ మపేక్షింప కయే వర్ధిల్లుచుండును. వృక్షము అధికముగా నున్నచోట వర్షములు కూడ నెక్కువగా కురియును. కాబట్టి యీశ్వర సృష్టిలో నున్న రహస్యము నెఱుగుటకు యత్నించిన కాని బోధపడదు.

హిం :- మనుజుడు స్వయంగా పశువులను చంపి తినుటలో పాప ముండ వచ్చును. కాని, అమ్మడు మాంసమును కొని, భైరవునకో, చాముండకో, దుర్గకో, వామ మార్గము ద్వారానో, యజ్ఞయాగాదుల నెప ముననో యర్పించి విధి విధానముల నన్నిటిని చేసి తింటె పాపం గలుగదు కదా ?

ర :- మాంసము తినువారు కానీ, తినవచ్చునని యుపదేశించువాడు కానీ, అనుమతి నిచ్చువాడు కానీ లేనిపక్షమున పశువులను చంపు వాడెవడు? వాని మాంస మమ్ము వాడెవడు ? ప్రాణులను హింసించువారు పలురకము లుగా నుందురు. చూడుడు, మనువు ఏమనుచున్నాడో ?

"అనుమంతా విశసితా నిహంతా క్రయవిక్రయీ
సంస్కర్తాచోప హర్తాచ ఖాదకశ్చేతి ఘాతకాః" మ. ౫. ౫౧.

చంపుటకు సలహా చెప్పువాడు, పశువులను కోయువాడు, చంపువాడు, మాంసమును కొనువాడు, అమ్మువాడు, మాంసమును వండువాడు, వడ్డించు వాడు, తినువాడు నను ఎనమండుగురును హింసకులే, పాపులే.

మరియు భైరవాది దేవీదేవతల నిమిత్తంగా పశువులను చంపు టయు, మాంసము తినుటయు మహాపాపము. అందువలననే వేదములందు పరమేశ్వరుడెక్కడను పశువులను చంపుటకు కానీ, మాంసము తినుటకు కానీ యాజ్ఞ నిచ్చి యుండలేదు.

మద్యపానము కూడ మాంసాహారముతోపాటు చెడుగులలో నొకటి. కాబట్టి ప్రసంగవశమున నయ్యదియు నిట చర్చించుచున్నాము.

ప్రమత్తుడు :- మాంసము తినుట దోషమని చెప్పినారు సరే, మద్య పానం చేయుటలో నెట్టి దోషమును లేదు గదా !

శాంతుడు :- మాంసభక్షణలో నెట్టి దోషమున్నదో యట్టిదోషమే మద్యపానమునందు నున్నది. మనుష్యుడు కల్లు, సారాయము త్రాగి మత్తెక్కి చేయగూడని పనిచేయును; చేయవలసిన పనిని చేయడు. న్యాయమునకు బదులు అన్యాయము, అన్యాయమునకు బదులు న్యాయము చేయును. సారాయము వికృత పదార్థములనుండి యుత్పన్నమగును. దానిని సేవించువాడు మాంసాహారియగును. సారాయము త్రావినందున శరీరమున ననేక వికారము లుత్పన్నములగును. మద్యపాయి విద్యాది శుభగుణములు విడిచి, దోషములందు జిక్కి ధర్మార్థ కామమోక్షములనెడి పురుషార్థములను సాధింపక, పశువువలె నాహార, నిద్రా, భయ, మైథున కర్మములందు ప్రవృత్తుడై మానవజన్మను దురుపయోగమొనర్చును. అందువలన మత్తు గలిగించు వస్తువుల నెన్నడును సేవింపరాదు. సారాయమువలెనే గంజాయి కూడ మాదక ద్రవ్యమే. అదియును బుద్ధిని నశింపజేయును. అందువలన నదియు సేవింపరాదు.

ధార్మికులారా! మీరేల పశువులను తను, మనో ధనములతో రక్షింప బూనరు ? హింసక జంతువులు పశువులపై నాక్రమణ మొనర్చినపు డవి మనవంక జాలి గలుగునట్లు జూచుట మీరెరుగరా ? ఆ పశువుల యెడ మీకు దయ గలుగదా ? "మమ్ములను చంపు వారికిని మేము పాలనిచ్చి, పోషింప మేము సిద్ధముగా నున్నాము. నిరపరాధులను సదా జంపుటలో నెట్టి శ్రేయస్సును వారికి గలుగదు. మీరు మమ్ముల రక్షింపుడని యెలు గెత్తి మొరబెట్టుకొను చున్నాము. మీరేల మా మొర విని మమ్ముల కాపా

డరు ?" అని మనతో చెప్పుచున్నవో యన బధికుల పాలబడిన పశువులు జాలిగలుగునట్లు మనలను జూచును. వానికి మనకువలె తమ యభిప్రాయములను వెల్లడింపదగిన వ్యక్తభాషలేదు. ఉన్నచో నవి కూడ న్యాయస్థానమున తమకు గలిగించు నన్యాయమును చెప్పుకొని న్యాయవ్యవస్థను కోరి యుండవా? పశువు లిప్పుడు మిక్కిలి కష్టదశలో నున్నవి. వానిని రక్షించు వారు లేరు. ఎవరైనను మాంసాహారి కాక పశువులను రక్షింప బూనిన మాంసాహారు లతనిని ద్వేషింతురు. వారు స్వార్థపరులు, వారికి దోషము కనిపింపదు. స్వార్థమును సాధించుటకై యెంతటి హింసాకార్యమైనను చేయుదురు. స్వార్థరహితులైనను పశువులను రక్షించుటకు సర్వవిధాల ప్రయత్నింపవలసి యున్నారు. ఆర్యులు సృష్టి ప్రారంభకాలమునుండి పశువులను పాలించుచు వచ్చిరి. అట్లే భూమండలములో నున్న వారందఱు నేడు పశు పాలనకు బూనుకొనవలయును. సజ్జనుల కిది కర్తవ్యము.అందు వలన లోకమునకు సుఖము కలుగును.

ఆర్యావర్త దేశవాసులు ధన్యులు. ఈశ్వరుని సృష్టిక్రమము ననుసరించి వారు పరోపకార మొనర్చుటకై యన్నివిధముల యత్నించి యుండిరి. ఇప్పుడును కొందఱు యత్నించుచున్నారు. పూర్వకాలమున నార్యులు, ఆర్యావర్తదేశపు రాజులు, మహారాజులు దేశమున నడవులను కాపాడుచుండెడివారు. అరణ్యములు లేకున్న పశువుల పాలన కష్టసాధ్యమగునని వారెరుగుదురు. పశువులకు కావలసినంత గడ్డి లభింపకున్న నవి చక్కగ బ్రతికి పుష్కలముగ పాలనీయజాలవు. కర్షకులకు వ్యవసాయమున తగినంత తోడ్పాటు నొసంగజాలవు. వృక్షములు లేక యడవులు తగ్గిపోయిన వర్షములును తగినంత పరిమాణంలో కురియవు. కాని, ప్రస్తుతమున మానవులు విపరీత వర్తనులైనారు. అడవులను నాశనము చేయుచున్నారు. పశువులను జంపుచున్నారు. సస్యములకు పశువుల మలమూత్రాది పదార్థములను ఎఱువులుగా వాడుటకు బదులు మనుజుల మల

మూత్రాదులను వాడి యనారోగ్యకరములగు ధాన్యాదుల నుత్పన్నముచేయు చున్నారు. ఇట్లు లోకమున కహితమును చేకూర్చుటలో తత్పరులై యున్నారు. ప్రస్తుతము వీరు చేయు పనులన్నియు విపరీతములుగా నున్నవి.

సత్పురుషులు విషమునుండియు నమృతము గ్రహింతురు. పశువులను చంపి మాంసమును దిని రోగముల పాలగుటమాని, వాని పాల వలన నారోగ్యమును బొంది సుఖించుట సత్పురుషుల కర్తవ్యము. పశువులను పాలించి వాని వలన నమృతము వంటి పదార్థములను బొంది సుఖింప వలయును. బంధుజనులారా ! మీ తనువులు, ధనము, మనస్సు నన్నియు గోవులు మున్నగు పశువుల పాలనమున నుపయోగింపకున్న మరియెందులకు ? పరమేశ్వరుడు పరమ కృపాళువై సృష్టిలో సమస్త పదార్థములను జీవుల కుపకారమొనర్చుటకు రచించి యున్నాడు. అట్లే మానవులము మనము కూడ పరమేశ్వరు ననుకరించి మన శక్తుల నన్నిటిని పరుల కుపకారము చేయుటకై వ్యయమొనర్చుట శుభకరము.

న్యాయ గ్రంథములందు పశువులకు పీడ కలిగించరాదని శాసన సూత్రము లున్నవి. వాని శక్తికి మించి వానిచే పని తీసికొనరాదని యున్నది. కాని యీ నియమముల నొక్కడును పాలింపకుండుట యాశ్చర్యకరము. పశువులకు బాధకలిగింపరాదని విక్టోరియా మహారాణియు నను శాసించియున్నది. పశువులను నిర్దయులై చంపుటకంటె మిన్నయయిన బాధ మరియొకటి కలదా ! 'నీవు ఉరిశిక్ష ననుభవింతువా ?' యని యొక యపరాధి నడుగుదుమేని వాడు జన్మాంత కైదు ననుభవింతునని చెప్పును కాని ఉరిశిక్ష కావలయునని కోరడు. కారణమేమి ? మరణబాధ యన్ని బాధల కంటె మిన్న. భోజనము చేయ నుద్యుక్తుడై యున్న వాని ముందున్న భోజన పూర్ణపాత్రను దొలగించిన వానికెంత కష్టము కలుగునో

యాలోచింపుడు ? ప్రస్తుత కాలమున, ప్రభుత్వపు టడవులలో నుండు గడ్డి గాదముకూడ పశువులు మేయరాదు. వాస్తవమున నా గడ్డి గాదము పరమేశ్వరుడు పశువులకై సృష్టించియున్నాడు. ఆ గడ్డి తినుటకేదైన నొక పశువెన్నడైన నరణ్యమున ప్రవేశించినచో నాపశువును కష్టపెట్టుటయే కాక యా పశువుయొక్క యజమానికి కలిగించు దుర్దశ యింతయని చెప్పరాదు. అడవిలో నిప్పంటుకొని యడవి యంతయు నాశమైపోయిన పోవచ్చు కాని, యందలి గడ్డికూడ పశువులు మేయరాదు. ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థ యిట్టిది. క్షుధాతురుడగు నొక యధికారి యెదుటనుండి మంచి భోజన పదార్థములతో నిండియున్న పళ్లెరమును తొలగించి యతని నా పదార్థములను తినకుండ చేయుదుమేని వానికి కష్టము కలుగదా? అట్లే పశువులకు, నాపశుపాలకులకు దుఃఖ మొదవునని యేల యీ ప్రభుత్వాధికారులకు తోచదు ? తనకు సుఖ దుఃఖము లెట్లు కలుగునో యట్లే యితరులకును కలుగునని ప్రతి మానవుడు నెంచవలయును. పశువులు, పశుపాలకులు దేశమున నెంత సుఖము ననుభవింతురో యంతగా వారు దేశమున కుపకార మొనర్పగలరు. పశువులు బలముగలవై యుండి పశుపాలకులు సుఖులైన, దేశమున పాడి పంటలకు కొదువ యుండనేరదు. ప్రభుత్వకోశము పుష్కలముగా నుండగలుగును. ప్రభుత్వము ప్రజలను పాలించుటలో నెక్కుడు బాధ నొందవలసిన యవసరముండదు. పశువుల సంఖ్య శూన్యమై పశుపాలకులు కష్టముల పాలగుదురేని దేశమున పాడి పంటలు వర్ధిల్లవు, కరువు వచ్చును. ప్రభుత్వము ప్రజలను పోషింపజాలదు. ప్రజలు ప్రభుత్వము వల్ల యాదరాభిమానముల వీడి యాందోళన చేయదొడగుదురు. ఇది యంతయు ననర్థములకు మూలము కాక మరియేమగును ? అట్టియెడ పశువృద్ధికి ప్రభుత్వమెంత కృషి యొనర్పవలయునో గుర్తింపవచ్చును. కాబట్టి యిప్పుడైనను పరిస్థితిని గుర్తించి ప్రజలకు సుఖము నొసంగు పశువులను జక్కగ పాలించి వాని యభివృద్ధికై యన్ని విధముల పాటుబడ యత్నిం

చుట శ్రేయస్కరమగును. పశువులను చంపకుండుటకై వలయు శాసన కట్టుదిట్టముల నొనర్చి పశుపాలనకై పాటుబడుట ప్రభుత్వబాధ్యత. ఇట్టి యుపయోగకరమగు విషయములను ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి గోచరమగునట్లు చేయుట మా కర్తవ్యము. పక్షపాతబుద్ధిని వదలి రక్షణ కార్యములందు తత్పరులగుట యెల్లరి కర్తవ్యము. జగదాధారుడగు నా పరమేశ్వరుడు మన కందఱకు సుబుద్ధి నొసగి రక్షించుగాక! మనమందఱము పరమేశ్వరుని కృపవలన లోకోపకారములగు కార్యములం దాసక్తిగల వారమై వాని నొనరించి సర్వవిధముల నానందము ననుభవింతుముగాక! నా యీ పలుకుల నీచెవితో విని యా చెవితో వదలకుందురుగాక! అనాథ పశువృందము పాలించుటకు ప్రతిజ్ఞాబద్ధులుకండు. అంతకంటె సత్కార్యము మఱియొకటి లేదు.

ఓ మహారాజాధి రాజా, జగదీశ్వర! యీ పశువులనెవడు పాలించి నను పాలింపకున్నను నీ కృప వీనిపై నున్నచాలు. దయతో వీనిని రక్షింపుము. వీనిని రక్షించు బుద్ధి మాకిచ్చి మమ్ముల కాపాడుదువుగాక!

ఓ౩మ్

జీ వ కా రు ణ్య ము

సీ॥ ఈ దేశమునను జన్మించి యా బుద్ధుండు
పశుహింస మాన్పంగ బాటుపడియె
ఈ దేశమున బస । వేశ్వరుం డుదయించి
పశుహింస మాన్పంగ । బాటుపడియె
ఈ దేశమునఁబుట్టి । శ్రీ దయానందుండు
పశుహింస మాన్పంగ । బాటుపడియె
ఇంకను నెందఱో । ఈ దేశమునఁ గల్గి
పశుహింస మాన్పంగ । బాటుపడిరి

గీ॥ పలువురు మహాత్ము లిట్టులు । పాటుపడియు
హింస యీ దేశమున నశి । యింపదయ్యె
పాపమున నింత పంతంబు । పాడియగునె ?
మిత్రవరులార । ఈశ్వర పుత్రులార !

పం. సోమనాధరావు

అంబా దర్శన గ్రంథమాల-46

భాగవత ఖండనము

పరిచయము

భాగవతమనగా నేమి? భగవంతునకు సంబంధించినది. అనగా భగవంతుని గూర్చి వేదమున కవిరుద్ధముగా విస్పష్టముగా తెలియజేయునది. అట్టిది సంస్కృతములో నున్నదా? సంస్కృతములో 'భాగవతము' అను పేరుతో దేవీభాగవతము, కృష్ణభాగవతము అను గ్రంథములు రెండు కలవు. ఇందేది వ్యాసకృతము? లేక రెండును వ్యాసకృతములా? అను సందేహము పాఠకులకు గలుగుట సహజము. ఆ సందేహనివృత్తి చేయుటకొఱకే శ్రీ మద్దయానంద సరస్వతి సంస్కృతమున భాగవత ఖండనమను గ్రంథమును రచింప దానిని తెలుగులో "కళాప్రపూర్ణ"బిరుదాంకితులు,దార్శనికులునైన పండితగోపదేవ్ గారు అనువదించిరి.

ఇందు దేవీభాగవతము వేదమున కవిరుద్ధముగా నుండుటచేత వ్యాసకృతమనియు, నదియే భాగవతనామమున కర్హమనియు నిర్ధరించిరి. మఱియు కృష్ణభాగవతములో శబ్దదోషములు, విషయదోషములు, పరస్పర విరుద్ధవచనములు, వేదవిరుద్ధములగువానిని వ్యాకరణశాస్త్రము ద్వారాను, యుక్తిమూలముననను, ఉదాహరణముల ద్వారాను, ఉపనిషత్తులు, భగవద్గీత, భారతము, మనుధర్మశాస్త్రము మున్నగు ప్రమాణముల ద్వారాను వెల్లడించిరి.

మఱియు పాషండులన నెవరో వారి చేష్టలేవియో కూడ విశదీకరించి వారి మార్గముల ననుసరించినవారికి దుర్గతి తప్ప

సద్గతి కలుగనేర దనియు వివరించిరి. మోక్షమును కాంక్షించు వారు జ్ఞానము సంపాదింపవలసినదే యనియు జ్ఞానములేకుండ భక్తి, పూజ మొదలగు వానిద్వారా భగవత్సాక్షాత్కారము కాని, మోక్షము కాని యసంభవమనియు సప్రమాణముగా నిరూపించిరి.

అంతియే కాక వేదములు, ఉపవేదములు, వేదాంగములు, మనుస్మృతి, మహాభారతము, హరివంశ పురాణము, వాల్మీకి నిర్మిత రామాయణము ననువాని పఠనపాఠనములు, శ్రవణ శ్రావణములు మాత్రమే చేయవలయునుగాని కృష్ణ భాగవతము మొదలగు గ్రంథ పఠన పాఠనాదులు కాని, శ్రవణ శ్రావణములు కాని చేయరాదని నిషేధించిరి సద్గ్రంథములు పఠించిన వారికి శుభములు చేకూరుననియు రచించిరి. కావున పాఠకులు ఈ గ్రంథము నందలి సత్యవిషయములు గ్రహించి సన్మార్గగాములై భగవంతుని దయవలన సుఖింతురు గాక !

అరమండ్ల వెంకయార్య

ఓ౩మ్

భాగవత ఖండనము

సం :- శ్రీమన్ భాగవతం పురాణం నామ కిమస్తి ?కుతః సందేహః ? ద్వే భాగవతే శ్రూయేతే - ఏకం దేవీభాగవతం; ద్వితీయం కృష్ణభాగవతం చేతి. అతో జాయతే సందేహః అనయోః కిమస్తి వ్యాసకృత మితి ? దేవీ భాగవతం శ్రీమద్ భాగవత మస్తి; నాన్యత్. కుత ఏతత్? శుద్ధత్వాత్ వేదాదిభ్యోఽ విరుద్ధత్వాచ్చ. అత ఏవ దేవీభాగవతస్య శ్రీమద్ భాగవత సంజ్ఞా. నాన్యస్య చ భాగవతస్య అశుద్ధత్వాత్ ప్రమత్త గీతత్వాచ్చ.

తెలుగు :- శ్రీమద్ భాగవత మను పేరుగల పురాణ మెయ్యది ? ఈ సందేహ మెందుకు కలిగినది ? రెండు భాగ వతములు విన నగుచున్నవి. ఒకటి దేవీభాగవతము, రెండవది కృష్ణభాగవతము. అందువలన వీనిలో నెయ్యది వ్యాస కృతమా యని సందేహము కలుగును. దేవీభాగవతమే శ్రీమద్భాగవతము. అదియే వ్యాసకృతము. మఱియొకటి కాదు. ఎందువలన ? శుద్ధమగుటవలన, వేదమునకు విరుద్ధము కానందువలన. అందువలననే దేవీభాగవతమునకే శ్రీమద్ భాగవతమని పేరు. ఇతర భాగవతము అశుద్ధము, ప్రమత్త గీతము నగుటవలన.

సం :- కించ తత్ "జన్మాద్యస్య యతోఽన్వయాద్ ఇతర శ్చార్థే ష్వభిజ్ఞః స్వరాట్" ఇత్యాది నిర్మితం యత్; కుత ఏత దశుద్ధమ్?

వేదాదిభ్యో విరోధాత్. కోఽస్తి విరోధః ? సర్వమేవ విరుద్ధమ్. కథమ్ ?

తెలుగు :- అశుద్ధము ప్రమత్తగీతము నగునది యేమి ? 'జన్మాద్యస్య....' అని నిర్మించిన దంతయు నశుద్ధమే. అది యశుద్ధ మెందువలన ? వేదాదులకు విరుద్ధమగుట వలన; విరుద్ధ మెయ్యది ? అంతయు విరుద్ధమే. ఎట్లు ?

సం :- "న నానార్థం న భిన్నార్థం నాసంహతం న చాధికమ్, న న్యూనం కష్టశబ్దం చ వ్యుత్క్రమాభిహితం న చ"

"నాసత్య మతిసత్యం వా సూక్ష్మం సత్యప్రయోజనమ్, ఏతద్ దశదోషరహితం వాక్య ముచ్చార్యం లేఖనీయం చ."

* ఇత్యుక్తం మార్కండేయ పురాణే. ఏతద్దోషవదస్తి ప్రమత్తగీతం భాగవతమ్. అతోఽకథనీయ మశ్రవణీయం చ.

తెలుగు :- ఎట్లన - 'అనేకార్థములు గలది, భిన్నార్థములు గలది, సంక్షిప్తము, అధికము, న్యూనము, క్లిష్టశబ్దములు కలది, వ్యుత్క్రమము- క్రమము విడిచి చెప్పబడినది, అసత్యము, అతిసత్యము, అల్పసత్యము ప్రయోజనముగా గలది, అను నీ దశదోషములు లేని వాక్యమే ఉచ్చరించుటకు

---

* మార్కండేయ పురాణమున (1-18) 'మార్కండేయః దశాష్ట దోషరహితో వక్తుం నిర్దేశ ఉపలభ్యతే-
స్కందపురాణే కుమారికాఖండే :- "నవభిర్ నవభిశ్చైవ విముక్తం వాగ్విదూషణైః" ఇత్యుక్తమ్- ఉపలభ్యతే.

వ్రాయుటకు యోగ్యము.' అని మార్కండేయ పురాణమున చెప్పబడినది. కాని ప్రమత్త పురుషునిచే జెప్పబడిన యీ భాగవతము పై దోషములతో గూడియున్నది. కావున నియ్యది కథగా జెప్పదగినది, వినదగినది కాదు.

సం :- కథం తర్హి – శుక ఉక్తవాన్ ఇదం భాగవతం పరీక్షితం ప్రతి ఇతి ?

నోక్తవాన్, కుతో నోక్తవాన్ ? శుకస్తు యుద్ధాత్ పురా మోక్షం ప్రాప్తవాన్ ఇతి మహాభారతే శాంతి పర్వణి లిఖితమ్. (మ. భా. అధ్యా 333) అతోఽశుద్ధమేవ 'శుకః పరీక్షితం ప్రత్యుక్తవాన్' ఇతి. తర్హి ఛాయాశుకేన ప్రోక్త మితి? స తు గృహస్థో న నగ్నః (-సంన్యాసీ). వ్యాస ప్రోక్త మస్తి న వా ? నైవాంబరీష శుకప్రోక్తమ్.

'నిత్యం భాగవతం శృణు హయగ్రీవ శుకప్రోక్తమ్' నిత్యం భాగవతం శృణు ఇతి సర్వం కథన మశుద్ధమేవ.

తెలుగు :- (దశవిధ దోషములతో భాగవతము కూడినదగుచో) శుకుడు (వ్యాసపుత్రుడు) భాగవతమును పరీక్షితునకు చెప్పినాడని యెట్లు చెప్పబడుచున్నది?(శుకుడు పరీక్షితునకు) చెప్పనే లేదు. ఎందువలన జెప్పలేదు ? శుకుడు (భారత) యుద్ధమునకు బూర్వమే ముక్తుడయ్యెను. ఇట్లు మహాభారతము శాంతి పర్వమున వ్రాయబడియున్నది. అందువలన శుకుడు పరీక్షితునకు జెప్పినాడనుట యశుద్ధమే. ఛాయా శుకుడు చెప్పియుండవచ్చునేమో ! (అదియును సరికాదు) అతడు గృహస్థుడు (సంన్యాసి కాడు) వ్యాసప్రోక్తమును కాదు.

అంబరీష శుకుడును చెప్పలేదు. 'నిత్యం భాగవతం శృణు అనునిట్టి శ్లోకమున నిత్యము భాగవతమును వినుము అని చెప్పుట యంతయు నశుద్ధమే.

సం:- అన్యేఽపి దోషాః సన్తి న వా? సన్తి బహవో దోషాః, ఏకదోషవతోఽపి గ్రన్థస్య ప్రామాణ్యం న భవతి; కుతో బహు దోషవతశ్చ. తస్మాత్ స్థాలీ పులాక న్యాయవత్ ప్రమాద స్తావద్ ద్రష్టవ్యః.

తెలుగు :- ఇతర దోషములు నున్నవా లేవా ? చాల దోషములున్నవి. ఒక్క దోషమున్న గ్రంథమే ప్రమాణము కాదు. బహుదోషములున్న నది యెట్లు ప్రమాణము కాగలదు? కావున స్థాలీపులాక న్యాయముతో ప్రమాదము చూడదగును.

సం :- "జ్ఞానం పరమం గుహ్యం మే
యద్ విజ్ఞాన సమన్వితమ్
స రహస్యం తదఙ్గం చ
గృహాణ గదితం మయా."

పరమ గుహ్యం యదస్తి జ్ఞానం తద్ విజ్ఞానమేవ భవతి; పున ర్విజ్ఞాన సమన్విత మితీదం (విశేషణం) వ్యర్థ మేవ. ఏవం చ చతుశ్లో క్యశుద్ధాస్తి.

తెలుగు :- "జ్ఞానం పరమం గుహ్యం మే యద్ విజ్ఞాన సమన్వితమ్" 'విజ్ఞాన సమన్వితమైన పరమ గుహ్యజ్ఞానము.'

ఇట పరమ గుహ్యజ్ఞాన మనగా విజ్ఞానమే యగును. అందు వలన మరల నాపరమగుహ్య జ్ఞానమునకు విజ్ఞాన సమన్విత మను విశేషణము వ్యర్థము. ఇట్లే 'చతుశ్లోకీ- నాలుగు శ్లోక ములు అశుద్ధములే.

" జన్మాద్యస్య యతోఽన్వయాది " భా. 2-1-30-34 యతః కుత ఇతి ప్రష్టవ్యః? కర్మణో వా కాలాద్, ఆహోస్విద్, ఈశ్వరాద్ వా కామాద్, ఆహోస్విద్ ప్రకృతేర్ వా బ్రహ్మణః. కించిదపి పూర్వం ప్రకృతం న దృశ్యతే. అత ఏవ సర్వమశుద్ధం కథనమ్.

తెలుగు :- "జన్మాద్యస్య యతః ...." ఇట 'యతః' (దేనివలన) అను పద మెందులకు ? (దీని యభిప్రాయ మేమి?) అని ప్రశ్నింప దగియున్నది. కర్మవలన లేక కాలము వలన, లేక ఈశ్వరుని వలన, కామము వలన, లేక ప్రకృతి వలన, లేక బ్రహ్మము వలన ?-దీనికి పూర్వము ప్రకృతము- ప్రకరణ మేదియు నిర్దేశింప బడలేదు. కావున నీ కథన మంతయు నశుద్ధమే. (పూర్వము నిర్దేశింపబడిన దానికి బదు లుగా సర్వనామ పదము ప్రయోగింపబడును. ఈ శ్లోకమునకు బూర్వము ప్రకరణ మేదియు (ప్రకృతము) నిర్దేశింపకయే దేనివలన అను అర్థముగల 'యతః' అను సర్వనామ పదము ప్రయోగించుట తగదని భావము.)

సం:- "భిక్షుభిర్ విప్రవసితే విజ్ఞానాదేష్ప్రృణి స్తవ" వసిస్సం ప్రసారణీ ఇతి మహాభాష్యమ్. "సంవత్సరోషితో భిక్షుః ప్రాప్య

పుణ్యకృతాం ల్లోకాన్ ఉషిత్వా శాశ్వతీ సమాః" ఇత్యుదాహరణమ్. విప్రవసిత ఇత్యశుద్ధ మేవ.

తెలుగు :- 'భిక్షుభిర్ విప్రవసితే....' వస = (నివాసే) ధాతువు. సంప్రసారణ కార్యము గలది. అని మహాభాష్యమున చెప్పబడినది. అందులకు ఉదాహరణములు :- సంవత్సరోషితః ప్రాప్య....ఉషిత్వా. ఈ యుదాహరణము లందు ఉషితః, ఉషిత్వా, అని ప్రయోగములు చూపబడినవి. కావున పై భాగవత శ్లోకమున 'విప్రవసితే' అని ప్రయోగించుట వ్యాకరణ విరుద్ధమై యశుద్ధమగుచున్నది. 'విప్రోషితే' అని ప్రయోగింప వలసినదని యభిప్రాయము.

సం :- "కథితో వంశవిస్తారో భవతా సోమ సూర్యయోః'

భా 10-1-1

"ప్రథనే వావశబ్దే" (అష్టా, 3-3-31) (ఇతి) శబ్దోపాధౌ విస్తరః, అన్యత్ర విస్తార ఏవ, కోఽస్తి శబ్దోపాధిః? కథన శ్రవణే. "విస్తరేణాత్మనో యోగం, విభూతిం చ జనార్దన, భూయః కథయ" (భ, గీ,)

"విభూతేర్ విస్తరో మయా" (భ, గీ,)

"నాస్త్యన్తో విస్తరస్య మే", (భ, గీ,)

"దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు"(భ, గీ,)

"నిశామయ తదుత్పత్తిం విస్తరాద్ గదతో మమ! ఏవం సతి కథితో వంశవిస్తారో భవతా" ఇత్యశుద్ధమేవ.

తెలుగు :- ''కథితో వంశవిస్తారో"- "ప్రథనే వావశబ్దే" అను పాణినీయ సూత్రము ననుసరించి శబ్దము అభిధేయ మైనపుడు,'విస్తరము' ఇతర స్థలములందు 'విస్తారము' అని ప్రయోగించుట సమంజసము, సాధువు అగును. 'ఇట శబ్దో పాధి' యననేమి ? కథనము, శ్రవణము- (చెప్పుట వినుట) ప్రస్తుతశ్లోకమున సోమ సూర్య వంశములను గూర్చి చెప్పుట వినుట యనునది స్పష్టము. కావున విస్తార శబ్దప్రయోగ మశుద్ధము. 'విస్తర' శబ్దము ప్రయోగము చేయవలసి యుండెను.

విస్తరేణాత్మనో, విభూతేర్ విస్తరో మయా; నాస్త్యంతో విస్తరస్య మే; దైవో విస్తరశః ప్రోక్తః, నిశామయ తదుత్పత్తిం విస్తరాత్" అను భగవద్గీతా వాక్యములందును ఇతర స్థలము లందును 'విస్తర'శబ్దమే ప్రయోగించుట చూడనగును, కావున భాగవతమున 'కథితో వంశవిస్తారో' అని 'విస్తార' శబ్దమును ప్రయోగించుట అశుద్ధమని సుస్పష్టమగుచున్నది.

సం:- 'నిగమకల్పతరో ర్గలితమ్.'(భా.1-1-3) ఇత్యాది

అత్ర వేదనిందాకృతా హి, 'పతితమ్' ఇతి వక్తవ్యే 'గలితమ్' ఇత్యశుద్ధమ్. ఏకా షష్ఠీ, ద్వే పంచమ్యౌ వాఽత్రా శుద్ధమేవ. 'శృణుత' ఇతి వక్తవ్యే 'పిబత' ఇత్యశుద్ధమేవ.

తెలుగు :- 'నిగమకల్పతరో' అను నీ శ్లోకమున వేదము నిందింపబడినది, 'పతితమ్' పడిన అని ప్రయోగించుటకు బదులు (గలితమ్=కుళ్ళిన) అని అశుద్ధప్రయోగము చేయ

బడినది. (నిగమ కల్పతరోః) ఇందలి ఒకషష్ఠీవిభక్తి లేక (నిగమకల్పతరోః, శుకముఖాత్) రెండు పంచమీ విభక్తులు ప్రయోగించుట అశుద్ధమే. ఈశ్లోకమునందే 'శృణుత వినుము అని ప్రయోగించుటకు బదులు'పిబత=త్రాగుము' అని ప్రయోగించుటయు అశుద్ధమే. ఇందు వేదవృక్షమునకు ఫలము భాగవతమనుటవలన భాగవతము శ్రేష్ఠమని భావము.

సం :- 'నేమం విరంచి ర్నభవో న శ్రీర ప్యంగసంశ్రయా ప్రసాదం లేభిరే గోపీ యత్తత్ ప్రాప ముక్తిదాత్ భా.10-9-20.

అత్రైకో నకారః సార్థకః. ద్వావనర్థకౌ స్తః. నిందా చ కృతా బ్రహ్మాదీనాం దేవక్యాదీనాం చ.

తెలుగు :- 'నేమం విరంచి' అను నీ శ్లోకమున ఒక నకారము సార్థకము. మిగిలినవి రెండును అనర్థకములు-అర్థ రహితములు. బ్రహ్మాదులయు, దేవక్యాదులయు నిందకూడ చేయబడినది.

సం :- "విప్రాద్ ద్విషడ్ గుణయుతాదరవింద నాభ పాదారవిందముఖా చ్ఛ్వపచం వరిష్ఠమ్" (భా. 7-9-10)

అత్ర బ్రాహ్మణనిందా కృతా "అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మా మబుద్ధయః" (భ.గీ. 7-24) అస్మాద్ విరుద్ధత్వా దశుద్ధోఽపి.

తెలుగు :- 'విప్రాద్ ద్విషడ్ గుణయుతాద్' అను నీ శ్లోకమున బ్రాహ్మణనింద చేయబడినది. అట్లే విష్ణువునకు

నాభిపాదాద్యవయవములు వర్ణించుట, 'అవ్యక్తుడనగు నన్ను మూర్ఖులు వ్యక్తునిగా నంగీకరింతురు' అను గీతావచనమునకు విరుద్ధమగుటచే అశుద్ధమే.

సం:- 'క ఉత్తమశ్లోక గుణానువాదాత్ పుమాన్ విరజ్యేత వినా పశుఘ్నాత్' (భా. 10-1-4)

అత్ర వేదవిహితకర్మ కర్తౄణాం నిన్దా కృతా. అర్థాత్ వేదానామపి. 'నాస్తికో వేదనిందకః' ఇత్యుక్తం మనునా. అత ఏవాయం భాగవతస్యాస్య కర్తా నాస్తికః.

తెలుగు :- ఈ శ్లోకము (క ఉత్తమశ్లోక....) న వేద విహితకర్మల నాచరించువారి నింద చేయబడినది. అర్థాపత్తితో వేదములను నిందించినట్లే యగుచున్నది. 'వేదముల నిందించు వాడు నాస్తికుడ'ని మనువు నుడివియున్నాడు. అందువలన నీ భాగవతకర్తయు నాస్తికుడే.

(ఉక్త శ్లోకమున- 'పరమయశస్వి యగువాని (కృష్ణుని) గుణానువాదము చేయుటకు - స్తుతించుటకు పశుఘ్నుడు - యాజ్ఞికుడు కాక మఱి యెవడు విముఖుడగును? అని వర్ణించు టలో 'పశుఘ్న' పదము వాడబడినది. పశుఘ్నుడన యాజ్ఞికు డని యర్థము, ఇట్లే 'గోఘ్న' పదమునకు అతిథి యని యర్థము. గోఘ్నుడన గోహింసకుడని కాదు, గోప్రాప్తి-గోవును పొందువాడని యర్థము. (ఇంటికి వచ్చిన యతిథికి గోవు నిచ్చుట పూర్వాచారము) లేక గో శబ్దమునకు గోవు వలన లభించు దుగ్ధాదులనియు నర్థము చెప్పవచ్చును. అతిథికి మధుపర్కము నిచ్చి సత్కరించుట వైదిక విధానము. మధు పర్కము అవుపెరుగు పాలు మున్నగువానితో నిర్మింపబడును,

అట్లే యాజ్ఞికుడు పశుఘ్ను డనబడును. యజ్ఞార్థము వలయు ఘృతాదుల కొఱకు గోవులను పెంచును. కావున అట్టివాని నిందించుట యాజ్ఞికుని నిందించుటయే కాక వైదిక కర్మలను తన్మూలమున వేదమును నిందించినట్లే యగునని ఖండనకారుని యభిప్రాయము.

సం :- "యద్ వాగ్విసర్గో జనతాఘవిప్లవో యస్మిన్ ప్రతి శ్లోక మబద్ధవత్యపి" (భా, 1-5-11)

అసంబద్ధోఽయం శ్లోకః.

వ్యాసనారద సంవాదే వ్యాసస్యాపి నిందా కృతా:- వ్యాసః శోకాతురోఽభూత్. తత్ర నారద ఆగతః. పునర్ నారదేన బోధిత ఇతి: వ్యాసస్తు నారాయణావతారః తస్య కథం శోకః సంభవేత్ ?

తెలుగు :- 'యద్ వా విసర్గో' ఈ శ్లోకమే అసంబద్ధము. (ఈశ్లోకములో ఉత్తరార్ధమున 'యశః సమన్వితనామముల శ్రవణము చేయు విధానమున్నది. పూర్వార్ధమున వాణి - విసర్గము - వాణి - వ్యాపారము చెప్పబడినది వాణియొక్క వ్యాపారము లేనపుడు శ్రవణక్రియ కలుగనేరదు. శ్రవణక్రియ యున్నపుడు వాణియొక్క వ్యాపారాభావము అంగీకరింప వలనుకాదు. అందువలన శ్లోక మసంబద్ధమనబడినది'.

'వ్యాసుడు శోకాతురు డయ్యెను, అక్కడకు నారదముని వచ్చి వ్యాసుని శోకమును దూరమొనర్చెను.' అను వ్యాస నారదుల సంవాదమున వ్యాసుని నింద చేయబడినది,- వ్యాసుడు నారాయణుని యవతారమని (భా, ౧, 3, ౨౦, న వ్యాసుడు

నారాయణుని ౧౫ వ అవతారము) చెప్పుచుండ నతనికి శోక మెట్లు కలుగును ? కలుగజాలదు. కావున ఇదియు నశుద్ధమే.

సం:– ''భస్మాసుర కథాయాం శివస్యాపి నిందా కృతా:– భస్మాసుర భయాచ్ఛివః కైలాసం విహాయ వనం గతవాన్. పునర్ విష్ణునా రక్షితః ఇతి. కస్మాదపి త్రైలోక్యే భయం న భవతి శివస్య. యది కశ్చిద్ బ్రూయాద్ దత్తవరాయ భస్మాసురాయ దండం న దత్తవాన్, తర్హి రావణాయ దత్తవరాయ శివేన దండః కథం దత్తః? యస్య క్రోధవేశేన సర్వం పంచభూతాత్మకం జగత్ భస్మీభూతం భవతి – తస్య భయం కర్తుం కః సమర్థః పుమాన్ భవేత్ ? బాణాసుర కథాయామపి శంకరస్య నిందా కృతా, 'కృష్ణేన శంకరః పరాజితః ఇతి. కోఽపి శంకరం పరాజేతుం సమర్థో నాస్తి.

తెలుగు :– 'భస్మాసురునకు భయపడి శివుడు కైలాసమును విడిచి వనమున కేగెను.' తదుపరి విష్ణువతనిని రక్షించెను. అను నీ భస్మాసురుని కథయందు శివుడు నిందింపబడెను. ముల్లోకములందును శివున కెవరివలనను భయము కలుగనేరదు. 'భస్మాసురునకు వరము నిచ్చినందున శివుడతనిని దండింపలేడు' అని యెవరేని యందురేని, రావణునకు వరము నిచ్చి యతని నేల దండించినాడు? (అనియడిగిన సమాధానమేమి ?) శివుని యల్పక్రోధము వలననే పంచభూతాత్మకమగు నీ జగత్తంతయు ప్రళయమగును. అట్టివానిని భయపెట్టు సమర్థమానవు డెవడున్నాడు ?

బాణాసురుని కథయందును శంకరుని నింద చూడబడు చున్నది. అందు 'కృష్ణుడు శంకరు నోడించెను', శంకరు నెవరును పరాజితుం జేయజాలరు,

సం :- గృహస్థానామపి నిందా కృతా కపోతగురుకరణ కథాయామ్ 'గృహస్థాశ్రమోఽశ్రేష్ఠః' ఇతి.

''యథా నదీనదాః సర్వే
సాగరే యాన్తి సంస్థితిమ్
తథైవాశ్రమిణః సర్వే
గృహస్థే యాన్తి సంస్థితిమ్''. మ, 6-70

శ్రేష్ఠ ఏవ గృహస్థాశ్రమో వ్యవహారే. అతోఽశ్రేష్ఠ కథనం యత్ తత్ ప్రమత్తగీతమేవ.

తెలుగు :- కపోత గురుకరణ(పావురమును గురువుగా జేసికొనుట) కథలో 'గృహస్థాశ్రమము చెడ్డది' యని గృహస్థాశ్రమము నిందింపబడినది.

('పుష్ణన్ కుటుంబం కృపణః సానుబంధోఽవసీదతి' భా, 10-7-73 కృపణుడు కుటుంబమును పోషించుచు అనుబంధ సహితము నశించును'.)

'నదీనదములన్నియు సముద్రమున జేరి స్థిరము లగునట్లు బ్రహ్మచారులు, వానప్రస్థులు, సంన్యాసులు-మూడాశ్రమముల వారు గృహస్థాశ్రమము నాశ్రయించి జీవింతురు. వీరి యోగ క్షేమములు గృహస్థముపై నాధారపడియుండున'ని మనువు గృహస్థమును ప్రశంసింప భాగవతము గృహస్థ మశ్రేష్ఠమనుట

సరికాదని భావము. మనువు ననుసరించి వ్యవహారమున గృహస్థాశ్రమము శ్రేష్ఠము. దానిని అశ్రేష్ఠము-చెడ్డది యనుట ప్రమత్తవచనము.

సం :- 'కృష్ణస్యాపి నిందా కృతా రాసమండల చీరలీలా కథాయామ్' పరస్త్రీభిర్ లీలాకృతవాన్ నగ్నదారా దృష్టవాం శ్చేతి. (రాసమండల- భా. 10. 29-33; 10-24)

'అదత్తానా ముపాదానం హింసాచైవావిధానతః పరదారోప సేవా చ శారీరం త్రివిధం స్మృతమ్" పాప మితి శేషః. (మ-17-7)

"నాగ్నిం ముఖేనోపధమేత్ నగ్నాం నేక్షేత చ స్త్రియమ్" ఇత్యాహ భగవాన్ మనుః అస్మాద్ విరోధా ల్లోకవిరోధాచ్చ ప్రమత్తగీత మేతత్. (మ. 4-13)

"ఆప్తకామో యదుపతిః కృతవాన్ వై జుగుప్సితమ్ కిమభిప్రాయ ఏతన్నః సంశయం ఛిన్ధి సువ్రత."
(భాగ. 10-23-29)

అత్రాపి కృష్ణస్య నిందా కృతా. సర్వజ్ఞః కృష్ణః కదాచి జ్జుగుప్సితం కర్మ న కుర్యాత్.

సుభద్రాహరణ కథాయాం కృష్ణార్జున సుభద్రాణాం నిందైవ కృతా.

"కృష్ణః కపటరూపిణ మర్జునం మహాత్మాస్తీతి కథితవాన్ ఇతి. అర్జునః కపటరూపం కృతవాన్; సుభద్రాఽపి నిందితం కర్మ కృతవతీ" ఇతి.

తెలుగు :- రాసమండల, చీరహరణలీలా కథలలో 'పరస్త్రీలతో లీలలు జరిపినట్లు, నగ్న స్త్రీలను చూచినట్లు' వ్రాసి కృష్ణుని నిందించుట సుస్పష్టము.

"ఇయ్యని పదార్థములను గ్రహించుట, విధిరహితహింస, పరస్త్రీ సేవనము, ఈమూడును శారీరిక పాపములుగా చెప్పబడినవి. 'నోటితో అగ్నిని ఊదుట తగదు. నగ్నస్త్రీలను చూడరాదు'. అని మనువు చెప్పియున్నాడు. ఇట్లు మనుస్మృతికి విరుద్ధమగుటచేత, లోకవిరుద్ధ మగుటచేతను పై కథలలో చెప్పినదంతయు ప్రమత్తగీతమేవ.

'ఆప్తకామో-' అనునీశ్లోకము నందును కృష్ణుడు నిందింపబడినాడు. (పౌరాణిక దృష్టిననుసరించి)సర్వజ్ఞుడగు కృష్ణుడు ఎన్నడు నిందిత కర్మచేయజాలడు.

సుభద్రాహరణ కథయందును కృష్ణుడు, అర్జునుడు, సుభద్ర ముగ్గురు నిందింపబడినారు, 'కృష్ణుడు కపటవేషమును ధరించిన అర్జునుని మహాత్ముడని చెప్పినాడు.అర్జునుడు కపటవేషమును ధరించెను. సుభద్రయు నిందిత కర్మ నొనర్చెను' అని.

సం :- ఇంద్రస్యాపి 'గోవర్ధనోద్ధరణ కథాయాం' నిందా కృతా. "ఇంద్రో లజ్జితో బభూవ" ఇతి- "అష్టాశీతి సహస్రాణా మృషీణాం మహాత్మనాం నిందైవ కృతా 'సప్తాహోత్థాన కథాయాం' తేషాం మధ్యే ఏకోఽపి పరీక్షితం సమాధాతుం సమర్థో నేతి.

బ్రహ్మణోఽపి 'వత్సహరణ హంసావతరణ కథాయాం నిందైవ కృతా 'అజ్ఞానీ బ్రహ్మ' ఇతి.

"తతః పుష్కరతః సృష్టస్సర్వజ్ఞో మూర్తిమాన్ ప్రభుః
బ్రహ్మ వేదమయః సాక్షాత్ ప్రజాపతి రనుత్తమః"

(భా. 1-14-10)

ఇతి మహాభారతవిరోధాత్ ప్రమత్తగీత మేతత్.

తెలుగు :- గోవర్ధనోద్ధరణ కథ యందు' ఇంద్రుడు లజ్జితుడయ్యెను" అని ఇంద్రుని నిందయు జేయబడినది.

సప్తాహెూత్థాన కథయందు "వారిలో నొక్కడును పరీక్షితుని శంకకు సమాధానము చెప్పుటకు సమర్థుడు కాలేదు' అని ఎనుబది యెనిమిది వేల ఋషులయు మునులయు నిందచేయబడినది.

వత్సహరణ హంసావతరణము నను కథలో 'బ్రహ్మ అజ్ఞాని' అని నిందింపబడినది. తదుపరి కమలరూప పృథివిని సృష్టించిన మీదట సర్వజ్ఞుడు శరీరధారియు, సాక్షాత్ వేదమయుడు, శ్రేష్ఠతముడు, ప్రజాపతి, ప్రభువునగు బ్రహ్మను సృష్టించెను. అను మహాభారత వచనమునకు 'బ్రహ్మ అజ్ఞాని' అను భాగవతవచనము విరుద్ధమగుటచే నిది ప్రమత్త గీతమే యగుచున్నది.

సం :- 'ధర్మేచార్థే చ కామే చ మోక్షే చ భరతర్షభ' యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి న కుత్రచిత్?

(మ. భా. ఆది.... 62-53)

మహాభారతాద్ విరుద్ధం యత్తన్న వ్యాసప్రోక్తమితి మహాభారతే. ఇదం తు భాగవతం మహాభారతాద్ విరుద్ధమేవాస్తి'. తస్మాత్ ప్రమత్తగీతమేవ.

తెలుగు :- 'ఓ భరతర్షభ ! ధర్మార్థకామ మోక్ష విషయ ములలో (నీమహాభారతమున)నిందేమి చెప్పబడినదో యదియే యన్యగ్రంథములలో నున్నది. ఇందు లేనిది యెందునులేదు. అను నీ వచనము ననుసరించి మహాభారతమునకు విరుద్ధ ముగా జెప్పనది వ్యాసుని కథనము కాదు. ఇట్లు మహాభారత మున చెప్పబడినందున ఈభాగవతము భారతమునకు విరుద్ధమే యగుచున్నది. కావున ప్రమత్త గీతమే యననగును.

సం :- "వందే మహాపురుషచరణారవిందమ్"

భా, 11-5-33

''ద్యాం మూర్ధానం యస్య విప్రా వదంతి ఖం వై నాభిం సోమ సూర్యౌ చ నేత్రే దిశః శ్రోత్రే యస్య పాదౌ క్షితిశ్చ, ధ్యాతవ్యోఽసౌ సర్వభూతాంతరాత్మా" 1.

''యద్ వాచా నాభ్యుదితం, యేన వాగభ్యుద్యతే తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే'' 2.

''యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతమ్ తదేవ బ్రహ్మ త్వం విద్ధినేదం యదిదముపాసతే'' కేన. 1-5

ఇత్యాదిభ్యః శ్రుతిభ్యో విరుద్ధమేవ చరణారవింద వంద నాదికమ్. అతోఽకథనీయ మశ్రవణీయం చేదం ప్రమత్తగీతం భాగవతమ్.

తెలుగు :- 'వందే' ఓమహాపురుష ! నీచరణారవిందము నకు ప్రణామము చేయుచున్నాను' అను నీ కథనము కూడ.

'ద్యాం మూర్ధానం'....ద్యులోకము నెవనికి శిరస్సుగాను, ఆకాశము నాభిగాను, చంద్రసూర్యులు రెండు నేత్రములు

గాను, దిక్కులు శ్రోత్రములుగాను, పృథివి పాదములుగాను. విప్రులు చెప్పుదురో ఆ సర్వభూతాంతరాత్మ ధ్యానము చేయ దగినవాడు. ''యద్వాచా" వాక్కుచే నెయ్యది చెప్పబడదో, దేనిశక్తి మూలమున వాణి మాటాడగలుగునో యదియే బ్రహ్మ మనియు నీవుపాసించునది బ్రహ్మము కాదనియు తెలిసి కొనుము.

"యన్మనసా...." ఏది మనస్సుతో విచారింప ననువు కాదో, దేని మూలమున మనస్సునకు మననశక్తి లభించునో యదియే బ్రహ్మమనియు నితరము నీవు ఉపాసించునది కాదనియు నెఱుగుము.

చరణారవింద వందనాదికము ఉపర్యుక్త శ్రుతి వచన ములకు విరుద్ధము. కావున నీ ప్రమత్త గీతమగు భాగవతము కథగా జెప్పరాదు, వినదగదు.

సం :- పూర్వాపర విరుద్ధ మప్యస్తి :-

నృసింహెూ న ప్రహ్లాదాయ వరో దత్తః. 'ఏకవింశతి పిత్రాద్యా స్తవ మోక్షం గచ్ఛన్తు'. పున రుక్తం ప్రమత్తేన.

'తావేవ రావణకుంభకర్ణౌ బభూవతుః' 'పున స్తావేవ శిశుపాలద న్తవక్త్రౌ బభూవతుః' ఇతి చ విరుద్ధమేవ.

తెలుగు:- (భాగవతమున)పూర్వాపర విరుద్ధము కలదు. 'నీతండ్రి మున్నగువారు '21మంది మోక్షమును పొందుదురు గాక' అని నృసింహుడు ప్రహ్లాదునకు వరమిచ్చెనని చెప్పి, ప్రమత్తునిచే మరల నిట్లు చెప్పబడినది. (హిరణ్యాక్ష, హిరణ్య కశిపులు) అను నిరువురు రావణ కుంభకర్ణులైరి. మరల

3)

వారికిచ్చెద 'మీరు నా లక్ష్యములైరి' అని. ఇది పరస్పర విరుద్ధము. (ముక్తులైనారు అన్పించుట విరుద్ధము)

సం :- 'భవాన్ కల్పవికల్పేషు న విముహ్యతి కర్హిచిత్'
(భా. 2-9-36)

ఇతి బ్రహ్మణే వరం దత్తం నారాయణేన. పునరుక్తమ్- 'బ్రహ్మా మాయాం ధృత్వా వత్సహరణం కృతవాన్,' ఇతి విరుద్ధమేవ.

తెలుగు :- భవాన్- 'నీవు కల్పము-సృష్టి, వికల్పము-ప్రళయములలో ఎన్నడును మోహమును పొందవు' అని నారాయణుడు బ్రహ్మకు వరము నిచ్చెను. అని చెప్పి మరల నిట్లనెను. 'బ్రహ్మ మాయచే (గోపాలుర) గోవత్సములను హరించెను' అని. ఇదియు విరుద్ధము. (భా. 10-14-60)

సం :- 'కృష్ణో నగ్నాం బాణాసురమాతరం న దృష్టవాన్' (భా. 10-63-20-21) పునరుక్తం ప్రమత్తేన 'చీరహరణం కృతవాన్' ఇతి. (భా. 10-22-17-20) విరుద్ధమేవ.

తెలుగు :- 'కృష్ణుడు బాణాసురుని నగ్నయగు మాతను చూడలేదు.' అని చెప్పినాడు. ('తన్మాతా కోటరా నామ నగ్నా ముక్తశిరోరుహా...తత స్తిర్యఙ్ముఖో నగ్నా మనిరీక్షన్ గదా(గ్రజః) మఱియు (అందు స్నానమాడుచున్న స్త్రీలవస్త్రములను తీసికొని, వారిని నగ్నలుగా బయటికి వచ్చుటకు బలవంతము చేసినాడు కృష్ణుడు) అని చీరహరణలీల(భా.10-22-17-20) వర్ణించియున్నాడు. ఇదియు విరుద్ధమే.

సం :- అనిత్యమసుఖమాలయం అశాశ్వతమిదం కృత్వా పున ర్జనన సాగరం 'మయానేన సద్గుణేనా మిత్యాః' ఇతి ఉపన్యస్తమ్. (గీ. 10-85, భా. 8-7-20-35 భా. 8-7, 21-37)

తెలుగు :- భాగ్యహీనుని కష్టంబు వలన దుఃఖ నిత్యత్వ, మరల సుఖము సుఖముండు వలన 'సద్ జ్ఞాన మనుష్యులకు తగ్గుటకు' అని స్తుతించుచున్నారు. శాస్త్రవ పరస్పర విరుద్ధము కాక మరి యేమగును ?

సం :- 'ఋతే జ్ఞానాన్న ముక్తిః' ఇతి శ్రుతేః, 'న హి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే' (గీ. 4-38), ఇతి స్మృతేశ్చ విరుద్ధం నను 'భక్తి రేవ మోక్షదాత్రీ' భాగవత మాహాత్మ్యం-1 శ్లో-8 లో 'భక్త్యా విముక్తిః స్మృతా', ఇతి వేదాదిభ్యో విరుద్ధమేవ, (భా 11-14-16)

తెలుగు :- జ్ఞానమువలన ముక్తి కలుగునని శ్రుతియు, ఈ లోకమున జ్ఞానముతో సమానముగ పవిత్రమైన వస్తువు మరియొకటి లేదని గీతాస్మృతియు చెప్పుచుండ, భాగవతమున 'భక్తియే మోక్షదాయకము' అని వర్ణించుట వేదాదులకు విరుద్ధమే యగును,

సం :- అతః సద్గ్రంథస్య భాగవతస్య ప్రత్యక్షవిరుద్ధ మస్తి ఏవ. అస్మాకం శాస్త్రాణాం మతేన్యూనం ఇదం ప్రమత్త గీతం గ్రంథమిదం న శ్రోతవ్యం ఇతి సిద్ధమ్, యో యః లోకా

చ్ఛ్రావయన్తి మూర్ఖత్వా చ్ఛృణ్వన్తి చ తే వై నరకే పతిష్యన్తి. యే ప్రమత్తగీత మిదం భాగవతం శ్రావయంతి శృణ్వంతి చ తే సర్వే పాషండినః; అత ఏవ మహాపాతకినః సన్తి. యశ్చ కథితవాన్ బోపదేవః సోఽపి పాషండీ, మహాపాతకీ చాస్తి. అత ఏవ ప్రమత్తగీతస్యాస్య భాగవతస్యాధ్యయన మధ్యాపనం శ్రవణం చ నరకగమన మేవ. కింబహునా లేఖేన ఏతావత్యేవ వేదితవ్యం యుష్మాభిః.ఏవమేవ-'జన్మాద్యస్య యతోఽన్వయా దితరశ్చ' (భా 1-1-1)ఇత్యాది శ్లోకై ర్నిర్మిత మిదం భాగవతం సర్వ మశుద్ధ మితి.

తెలుగు :- కావున నీభాగవతమను పేరుగల కుగ్రంథమునకు కర్త మూర్ఖుడే. ఈకారణమువలన సుఖాభిలాషు లెవ్వరు ప్రమత్తునిచే చెప్పబడిన యీ భాగవతనామక గ్రంథము నెన్నడు చెప్పగూడదు; వినగూడదు అని సిద్ధాంతము. లోభము వలన నెవరు వినిపింతురో, మూర్ఖతకారణముగా నెవరు విందురో వారు నిశ్చయముగా దుఃఖముల పొలగుదురు. ప్రమత్తగీతమగు నీభాగవతమును వినిపించువారు, వినువారును ఎల్లరును పాషండులు. కావున వారు పాతకులగుదురు. ఈ భాగవతమును రచించిన బోపదేవుడును పాషండుడు, మహాపాతకియు నైయున్నాడు. అందువలన ప్రమత్తగీతమగు నీభాగవతమును చదువుట చదివించుటయు వినుటయు నరక ప్రాప్తియే యగును. ఎక్కువ వ్రాయనేల? ఈ వ్రాసినదానితోనే మీరు తెలిసికొనుడు.

ఇట్లే 'జన్మాద్యస్య....'అను నీశ్లోకములతో వ్రాసిన భాగవతమంతయు నశుద్ధమే.

సం :- కథం తర్హి శ్రీధరాదిభిర్ అశుద్ధసోపరిటీకా కృతా? అజ్ఞానాత్-కుత ఏత దజ్ఞానత్వం తేషు శ్రీధరాదిషు? న జ్ఞాత మశుద్ధం తైః; అతోఽజ్ఞానత్వమేవ. "సత్యం పరం ధీమహి" ఇత్యత్ర శిష్యాభిప్రాయమ్,' ఇత్యుక్తవాన్ ప్రమత్తః శ్రీధర' ఇతి. శిష్యాస్తు యుష్మది వర్తన్తే. కుతోఽభిప్రాయ స్తత్రా యాతః? ఏకోఽపి బ్రూయాదేవ- 'అహం బ్రవీమి' 'వయం బ్రూమో' వా, "అస్మదో ద్వయోశ్చ" ఇతి వ్యాకరణసూత్రాత్. అతోఽశుద్ధ మేతత్- 'శిష్యాభిప్రాయం బహువచన మితి".

తెలుగు :- అటులయిన నీ యశుద్ధ భాగవతమునకు శ్రీధరు డెట్లు టీకను రచించెను? అజ్ఞానమువలన రచించెను. శ్రీధరాదులలో నజ్ఞానము కలదని యెట్లు తెలియనగును? వారు అశుద్ధిని తెలిసికొనరైరి. అందువలన అజ్ఞానులే.

'సత్యం పరం ధీమహి'అను నీవాక్యమున శిష్యుల యభి ప్రాయముతో 'ధీమహి' అని బహువచనము ప్రయోగించినట్లు ప్రమాదియైన శ్రీధరుడు చెప్పెను. శిష్యుల యభిప్రాయముతో జెప్పియుండినచో వాక్యమున 'యుష్మద్' పదముతో నిర్దేశింప బడవలసియుండెను. కావున నిట శిష్యుల నిర్దేశ మెటనుండి వచ్చినది. ఆయభిప్రాయముతో జెప్పుటకు ? (శిష్యుల యభి ప్రాయముతో 'ధీమహి' బహువచన మెట్లు కాగలదు ?)

'అస్మదో ద్వయోశ్చ' అనగా 'అస్మద్ శబ్దమునకు ఏకత్వ మున ద్విత్వమున బహువచన ప్రయోగము వికల్పముగా కలుగును' అను పాణినీయ సూత్రము ననుసరించి- అహం

బ్రవీమి-నేను చెప్పుచున్నాను- వయం బ్రూమః-మేము చెప్పుచున్నాము అని ఒకవ్యక్తి కూడ ప్రయోగింపబడును. కావున శిష్యాభి ప్రాయముతో బహువచనమని చెప్పుట అశుద్ధమే యగును.

సం :- 'అన్యకృతమితి న శంకనీయమ్' ఇత్యుక్తం శ్రీధరేణ. 'ప్రాప్తౌ సత్యాం నిషేధః' అతోఽన్యకృతమేవ.

నాయం శ్రీధరనామా. కస్తర్హి? దరిద్రాధరనామైవాస్తి. కుతః? మూర్ఖత్వాత్. కిం బహునా లేఖేన. శ్రీధరాదీనాం జ్ఞానమేవ నాస్తి వేదాదిషు; ఇతి స్థాలీపులాకన్యాయేన లేఖనం కృతమస్మాభిః. తద్ యుష్మాభిర్ వేదితవ్యమ్- సర్వం భాగవతమశుద్ధమితి.

తెలుగు :- 'ఈభాగవతము అన్యకృతము, కాదు.' వ్యాసకృతము అని శ్రీధరుడు వ్రాసియున్నాడు. కాని భాగవతము వ్యాసకృతము కాదు; అన్యకృతమే యని శ్రీధరుని వాక్యము వలననే తెలియుచున్నది. 'ప్రాప్తి కలిగినపుడే నిషేధింపబడు' నను లౌకికన్యాయము ననుసరించి భాగవత మితరునిచే వ్రాయబడినదని శంకించినపుడే శంకింపజనదని నిషేధింపబడుట లోకసిద్ధము.

ఈ భాగవత టీకాకర్తయు (శ్రీధరుడు - లక్ష్మీ - విద్యాధరుడు) శ్రీధరనామము కలవాడు కాడు. దరిద్రాధరుడే (దారిద్ర్యం=మౌర్ఖ్యం. దానిని ధరించువాడు) అయియుండును. ఎక్కువ వ్రాసిన ప్రయోజనమేమి? శ్రీధరాదులకు వేదాదు

ఇందు స్థానము లేదు. అని స్మార్తపుత్రుని న్యాయము ననుసరించి మాతి కొంచెపు ప్రాయుబడినది. భాగవతఖండనము సద్గ్రంథ మని మీరు తెలిసికొందురు.

సం :- బ్రాహ్మణ క్షత్రియ విట్ శూద్రా వర్ణాః, బ్రహ్మచారి, గృహీ, వనీ, సంన్యాసిన ఆశ్రమాశ్చ త్వారః ఏషాం వేదేషు మనుస్మృతౌ చ ధర్మా ఉక్తాః. ఏతద్విరుద్ధ ధర్మనిష్ఠా పాషండిన ఏవ కిం లక్షణాస్తే ? చక్రాంకితాః ఊర్ధ్వ పుండ్ర కాష్ఠమాలాధారిణః. తప్తముద్రధారణం నరక వాసహేతవే. తస్మాత్ త్యాజ్య మవర్ణం ద్విజైః నరకభయాదితి జాబాలిః"

"విష్ణోశ్చక్రధారణం తప్తత్వా తప్తముద్రాంకధారణమ్ మాం మా పూజయ విగ్రహం ప్రతిలింగధారిణామ్" ఇత్యాహ విష్ణుస్మృతౌ.

"యజ్ఞో వై విష్ణుః" ఇతి శ్రుతేః యజ్ఞకర్తా వైష్ణవో నాన్యః.

తెలుగు :- బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రములను నాలుగు వర్ణములు, అట్లే బ్రహ్మచారి, గృహస్థుడు, వాన ప్రస్థుడు, సంన్యాసి అను నాలుగు ఆశ్రమములు కలవు. వీని ధర్మములు వేదములందును మనుస్మృతి యందును వర్ణింపబడినవి. వానికి విపరీతముగా నుండువారు పాషండులే. వారి లక్షణము లెట్టివి ?

చక్రాంకితులగుట : ఊర్ధ్వ పుండ్రములు ధరించుట, తులసికాష్ఠముచే చేయబడిన మాలాధారణము మున్నగు లక్ష

ణము లన్నియు పాషండలక్షణములే. తప్తముద్రలు, ఊర్ధ్వ పుండ్రములు నరకవాసమునకు సాధనములు. కావున నివి త్యాజ్యములు. నరకమునకు భయపడు ద్విజులు వీనిని ధరింప రాదు. అని జాబాలి.

విష్ణుపురాణమున :

'విభూతిధారణ, రుద్రాక్షధారణ విడిచి శివలింగరూపుడ నగు విశ్వేశుడనైన నన్ను పూజింపకుము' అని చెప్పబడినది.

'యజ్ఞమే విష్ణువని శ్రుతి చెప్పుచున్నందున యజ్ఞ మొనర్చువాడే వైష్ణవుడు-ఇతరుడు కాదు.

సం :- బృహన్నారదీయే పురాణే ధర్మభగీరథ సంవాదే భగీరథం ప్రతి ధర్మరాజ వాక్యమ్-"యస్తు సంతప్త ప్రశంఖాది లింగాంకిత తను ర్నరః స సర్వయాతనాభాగీ చాండాలః కోటి జన్మసు. ఏతల్లక్షణాః పాషండినః. యే తు పాషండి మత విశ్వాసిన స్తేஉపి.

"పాషండినో వికర్మస్థాన్ బైడాలవ్రతికాన్ శఠాన్ హైతు కాన్ బకవృత్తింశ్చ వాఙ్మాత్రేణాపి నార్చయేత్" ఇత్యాహ మనుః. అత ఏవ వాఙ్మాత్రేణాపి పాషండిభి స్సహ వ్యవహారో న కర్తవ్యః.

తెలుగు:- బృహన్నారదీయ పురాణమున ధర్మభగీరథుల సంవాదమున భగీరథుని గూర్చి ధర్మరాజు చెప్పిన వచనము-

బాగుగ కాల్చిన శంఖాదులవలన అంకితము చేయబడిన (ముద్రలు వేయబడిన) శరీరముగల మనుష్యుడు సర్వదుఃఖ

ముల ననుభవింపవలసినవారై కోటిజన్మలవఱకు చాండాలు డగును? ఇట్టి లక్షణములు కలవారే పాషండులు-పాషండుల మతమును విశ్వసించువారును పాషండులే.

"పాషండులు, దుష్కర్మల నాచరించువారు, బిడాల వ్రతులు, శఠులు, కుతార్కికులు, కొంగవంటి భక్తులు నగు వారిని మాటలతోనైన సత్కరింపరాద"ని మనువు చెప్పు చున్నాడు. అందువలన పాషండులతో వాగ్వ్యవహారమైనను చేయదగదు.

సం:- పాషాణాది మూర్తిపూజనం పాషండి మతమేవ. కుత ఏతత్ ? వేదాదిభ్యో విరోధాత్.

"యద్ వాచా నాభ్యుదితం యేన వాగభ్యుద్యతే తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే. "యన్మనసా న మనుతే యేనాహుర్ మనోమతమ్ తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే" "యత్ ప్రాణేన న ప్రాణతే యేన ప్రాణః ప్రణీయతే తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే" ఇత్యాది శ్రుతిభ్యః, అత ఏవ పాషాణాది కృత్రిమ మూర్తి పూజనం వృథైవ.

"అవ్యక్తం వ్యక్తి మాపన్నం మన్యన్తే మా మబుద్ధయః"

ఇతి భగవద్ గీతావచనమ్.

కిం బహునా లేఖేన; ఏతావతైవ సజ్జనైర్ వేదితవ్యమ్-విదిత్వా ఆచరణీయ మేవ.

4)

దయానంద సరస్వత్యాఖ్యేన స్వామినా నిర్మిత మిదం పత్రం వేదితవ్యం విద్వద్భిరితి. శుభం భవతు వక్తృభ్య శ్శ్రోతృభ్యశ్చ.

వేదోపవేద వేదాంగ మనుస్మృతి మహాభారత హరివంశ పురాణానాం వాల్మీకి నిర్మితస్య రామాయణస్య చాధ్యాపన మధ్యయనం కర్తవ్యం కారయితవ్యం చ. ఏతేషామేవ శ్రవణం కర్తవ్య మితి.

తెలుగు :- ఇట్లు మున్నగువానిచే జేయబడిన విగ్రహముల పూజించుట పాషండుల మతమే. కారణమేమన ? వేదాదులకు విరుద్ధమగుటచేతనే.

"ఏది వాణిచే వర్ణింప నలవికాదో దేనిచే వాణి మాటలాడ సమర్థమగుచున్నదో అదియే బ్రహ్మమని యెఱుంగుము. నీవు ఉపాసించునది కాదు."

"ఏది మనస్సుతో నాలోచింప నలవికాదో, దేనిమూలమున మనస్సునకు ఆలోచించు శక్తి కలుగుచున్నదో అదియే బ్రహ్మము...."

"ప్రాణవాయువు వలన జీవింపక, దేని మూలమున ప్రాణము గతికలది యగుచున్నదో యదియే బ్రహ్మము; నీవు ఉపాసించునది కాదు.

మున్నగు శ్రుతులకు విరుద్ధమగుట వలన కృత్రిమము లగు ఱాతి విగ్రహముల పూజించుట వ్యర్థమే.

"మూర్ఖులు వ్యక్తముకాని నన్ను వ్యక్తుడనని యెంచు చున్నారు" అను గీతావచనమునకు విరుద్ధమగుటచే విగ్రహ పూజనము చేయరాదని భావము. ఎక్కువ వ్రాసి యేమి ప్రయోజనము ? ఈవ్రాసిన దానిని బట్టియే సజ్జనులు తెలిసి కొని యాచరింపవలయును.

ఈ 'విజ్ఞాపన పత్రమును దయానంద సరస్వతీస్వామి వ్రాసెను'- అని విద్వాంసులు తెలిసికొనవలయును. ఈవిషయ మును చెప్పువారికి వినువారికి శుభము కలుగుగాక !

వేదములు, ఉపవేదములు, వేదాంగములు, మనుస్మృతి, మహాభారతము, హరివంశపురాణము, వాల్మీకి నిర్మిత రామా యణము ననువాని పఠనపాఠనములు, శ్రవణ శ్రావణములు జరుగవలయును.

శ్రీమద్దయానంద స్వామినా విరచితస్య భాగవత ఖండ నస్య పండిత గోపదేవ విరచిత ఆంధ్రభాషానువాదః సమాప్తః.

దయానంద ఉపదేశక మహావిద్యాలయః
పింగళనామ సం. కార్తీక బహుళ దశమీ,

గోపదేవ్
ఆచార్యులు-దయానంద ఉపదేశక మహావిద్యాలయము
మలకపేట - హైదరాబాద్.

లక్ష్మీ సూక్తము

(లక్ష్మీప్రద పరమేశ్వరస్తుతి - ఋగ్వేద పరిశిష్టము)

మొదటి మాటలు

సిరి సంపదలు వర్ధిల్లుటకు సదుపాయము -

ఇయ్యది యర్థప్రధాన యుగము. లోకమున నెల్లరు అర్థ సంపాదనమున నిరంతరము నిమగ్నులైయుండు దిన ములివి. అర్థము పురుషార్థములలో రెండవదిగా లెక్కింప బడినది. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ పురుషార్థ ములని యెఱుగని వారెవ్వరు ? లక్ష్మీవిహీనుడు లోకమున కొఱగాని వాడు. లక్ష్మీ సంపన్నుడు లోకమున విద్వాం సుడు, ప్రతిష్ఠావంతుడు, భద్రపురుషుడుగా ంచబడును.

అర్థ సంపాదన కెల్లరు నెన్నియో విధముల ప్రయ త్నించుచున్నారు. ఎన్నియో యుపాయము లాలోచించు చున్నారు. అన్ని సాధనములలోను ఉత్తమ సాధనమును మీ కందజేయు చున్నాను. పాఠకు లెల్లరు ఈ లక్ష్మీ సూక్తమును నిత్యము శుద్ధులై జపించి, ఈ ఋక్కులతో భగవంతుని నిత్యము ప్రార్థించిన వారికి పరమేశ్వరుడు లక్ష్మిని ప్రసాదించును. నిత్యమీ ఋక్కులతో అగ్నిలో ఆహుతుల నొసంగి, అర్థసహితముగా ఋక్కులను జపిం చువారికి లక్ష్మి చేకూరును.

పింగళనామ సం॥ దీపావళి
10-11-1977

గోపదేవ్

అథ లక్ష్మీ సూక్తమ్ - ఋగ్వేద పరిశిష్టస్థమ్

లక్ష్మీ ప్రదుడగు పరమేశ్వరుని స్తుతి

"ఓ౩మ్ హిరణ్య వర్ణాం హరిణీం
సువర్ణ రజత స్రజామ్
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదో మమావహ"

అర్థ:- ఓ జాతవేద ! ఓ వేదోత్పాదక ! ఓ సర్వ వస్తు జ్ఞాత ! ఓసర్వ పదార్థప్రద ! పరమేశ్వర ! సువర్ణ వర్ణయు దర్శన మాత్రమున సర్వజన చిత్తము నా కర్షించు నదియు, స్వర్ణ రజత మాలాలంకృతయు, ఆహ్లాదదాత్రియు, సువర్ణ మయియునగు లక్ష్మిని ప్రసాదింపుము ॥1॥

"ఓ౩మ్ తాం మ ఆ వహ జాత వేదో !
లక్ష్మీ మనపగామినీమ్
యస్యాం హిరణ్యం విందేయం,
గామశ్వం పురుషానహమ్"

అర్థ:- ఓ జాతవేద ! పరమేశ్వర ! క్షీరప్రదములగు గోవులను, వాహనోపయుక్తములగు నశ్వములను, ఉత్తమ పురుషులను ప్రసాదించు, బంగారమునధికముగా జేకూర్చు, లక్ష్మీ నన్నెన్నడు విడువకుండునట్లను గ్రహింపుము ॥2॥

"ఓం అశ్వపూర్ణాం రథమధ్యాం
హస్తినాదప్రమోదినీమ్
శ్రియం దేవీ ముప హ్వాయే
శ్రీర్ మాదేవీర్ జుషతామ్"

అర్థ:- ఓ జాతవేద ! ఈశ్వర ! నీచే ప్రేరేపింపబడి నా కొఱకు నా సమీపమునకు వచ్చు శ్రీదేవిని నేనాహ్వానింతును. లక్ష్మీదేవి నీ యాజ్ఞ వలన నన్ను విడిచి యెటకును వెళ్ళక నాసమీపముననే స్థిరముగా నుండుగాక ! ఆ లక్ష్మి యశ్వపూర్ణయై, రమణీయ మధ్య భాగముగలదై, గజ ఘీంకార ప్రమోదినియై, రాజ్య సంపద నుల్లసింపజేయుచు నాకడనే యుండుగాక ! ॥3॥

"ఓం కాంసోస్మితాం హిరణ్యప్రాకారా
మార్ద్రామ్ జ్వలంతీం తృప్తాం తర్పయన్తీమ్
పద్మేస్థితాం పద్మవర్ణాం
తామిహోపహ్వాయే శ్రియమ్"

అర్థ:- ఓ జాతవేద ! భగవన్ ! కంచు కాంతి వంటి స్మిత శోభ కలదియు, సువర్ణ ప్రాకారయు, తృప్తయు,ఆనంద పూర్ణకామయు, స్వయం ప్రసన్నయై, యితరుల నానందముతో బ్రసన్నులంజేయునదియు, పద్మాసనస్థయు, పద్మవర్ణయునగు లక్ష్మి నీకృపచే నన్నుజేరి నన్నానందింపజేయునుగాక ! ॥4॥

"ఓమ్ చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం
శ్రియం లోకే దేవజుష్టాముదారాం,
తాం పద్మనేమిం శరణ మహం ప్రపద్యే
అ లక్ష్మీ ర్మే నశ్యతాం త్వాం వృణోమి"

అర్థ:- ఓ జాతవేద ! ఈశ్వర ! విద్యావిజ్ఞానములతో నాహ్లాదము నొసంగునదియు, మిక్కిలిగా భాసించునదియు, కీర్తిచే ప్రకాశించునదియు, సర్వలోక ప్రసిద్ధయు, నీ లోకమున విద్వాంసులచే, రాజులచే, మహర్షులచే సేవింపబడునదియు, ఉదార శీలయు, పద్మనేమియు, నీచే నుత్పన్నము చేయబడి నట్టిదియు నగు లక్ష్మీదేవిని నేను శరణుజొచ్చు చున్నాడ. ఓ లక్ష్మీ ! నీ కృపచే నా దారిద్ర్యము నశించుగాక ! అందులకే నిన్ను ప్రార్థించుచున్నాను ! ||5||

"ఓమ్ ఆదిత్యవర్ణే తపసోఽధి జాతో
వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః,
తస్య ఫలాని తపసా నుదన్తు మా
యాన్తరా యాశ్చ బాహ్యా అ లక్ష్మీః"

అర్థ:- ఓయాదిత్య వర్ణా ! చితిశక్తీ ! ఓ జాతవేద ! ఈశ్వర ! నీ జ్ఞానమయమగు ననంత శక్తివలన సంసార (ప్రపంచ) రూప బిల్వ వృక్షము జనించినది. దాని ఫలములు ఆదిత్యుని తాపముచే పక్వములై జీర్ణములై భూమిపై బడునట్లు ప్రపంచ వృక్షపు పదార్థములు కాలక్రమమున జీర్ణించునట్లు, ఛలకపటరూప విఘ్నములును, అవమానములును త్యజింపదగినవి.

వీనిని పరమేశ్వర ! నీ కృపాకటాక్షాది గుణములు నా నుండి దూరమొనర్చుగాక ! అట్లే అ విద్య, అలసత మున్నగు సాంసారికములగు విరోధి గుణము లును నా నుండి దూరములగు గాక ! ॥6॥

"ఓమ్ ఉపైతు మాం దేవసఖః
కీర్తిశ్చ మణినా సహ,
ప్రాదుర్భూతోఽసి రాష్ట్రేఽస్మిన్
కీర్తిం వృద్ధిం దదాతు మే"

అర్థ:- ఓ దేవ సఖా ! దివ్యగుణులగు విద్వాంసులకు నీవు సఖుడవు, విద్యానిధివి. అట్టి నీవు నన్ను కరుణించి, నన్ను ప్రాప్తింపుము - నా హృదయాంతరమున ప్రకా శింపుము, మణినా-ఈశ్వరుని కృపచే నాకు కీర్తియు లభించుగాక ! ప్రభూ ! నీ యఖండ రాజ్యమగ నీజగత్తున నీవు ప్రాదుర్భూతుడవగునట్లు నా హృద యమునను ప్రకటితుడవగుము.

ఓ జాతవేద ! పుణ్యకీర్తియు విద్యాది గుణవృద్ధియు నీ కృప వలన నాకు లభించుగాక ! ఈ నా ప్రార్థనను నీవు స్వీకరింపుము ॥7॥

"ఓమ్ క్షుత్పిపాసామలా జ్యేష్ఠా
అలక్ష్మీర్నాశయామ్యహమ్,
అభూతి మసమృద్ధిం చ
సర్వాం నిర్ణుద మే గృహాత్"

అర్థ:- ఓ జాతవేద ! ఈశ్వర ! నీ కృపవలన ఆకలి దప్పి

కల రూపములో మలినమై యమాన్యమైన య
లక్ష్మిని-దరిద్రదేవతను నశింప జేయుదును. భగవన్
! నీవు మాత్రము అనైశ్వర్యమును, అ సమృద్ధిని,
సుఖాభావము నంతటిని నా గృహమునుండి దూర
మొనర్చుము. సర్వైశ్వర్యమును సర్వసుఖములను
చేకూర్చుము. ||8||

"ఓమ్ గంధ ద్వారాం దురాధర్షాం
నిత్యపుష్టాం కరీషిణీమ్,
ఈశ్వరీం సర్వభూతానాం
తామి హోపహ్వయే శ్రియమ్."

అర్థ:- గంధ ద్వారయు - అన్ని యెడల సుగంధమును
వ్యాప్తము చేయునదియు, దురాధర్ష-అవమానింప
నలవికానిదియు, సర్వపూజ్యయు, నిత్యము పుష్టి
నొసంగునదియు, పురుషార్థశీలురను వశపఱచుకొను
స్వభావము కలదియు, సర్వ ప్రాణుల కీశ్వరియు,
నిత్య సుఖదయు నగు లక్ష్మిని నెల్లపుడు రక్షింతును,
దేవ ! అట్టి లక్ష్మిని నాకు ప్రసాదింపుము ||9||

"ఓమ్ మనసః కామ మాకూతిం
వాచః సత్య మశీమహి
పశూనాం రూప మన్నస్య
మయి శ్రీః శ్రయతాం యశః."

అర్థ:- ఓ జాతవేద ! ఈశ్వర ! నీ కృపవలన, పూర్ణానంద
దాయకమగు కోరికను, సత్య భాషణాత్మకమగు

జ్ఞానమును పొందుదునుగాక ! చూడ సుందరము లగు పశువులను, ప్రియకరమగు నన్నమును పొందు దునుగాక ! నీ భక్తుడనగు నాకు పశుసంపద, అన్నలక్ష్మియు నెల్లపుడు లభించుగాక ॥10॥

"ఓమ్ కర్దమేన ప్రజా భూతా
మయి సంభ్రమ కర్దమ
శ్రియం వాసయ మే కులే
మాతరం పద్మమాలినీమ్"

అర్థ:- ఓ పరమేశ్వర ! నీచే నుత్పన్న మొనర్పబడిన లక్ష్మి నీ కృపవలన, పురుషార్థము చేతను లభించును. ఓ కర్దమ ! ఓ పురుషార్థ యుక్తమగు నుద్యమమా ! ఈశ్వరుని కృపతో నీవు నా యెడనుద్యుక్తమై యుండుము - ఉద్యమ శీలత నన్ను విడనాడ కుండు గాక ! భగవన్ ! నా ప్రయత్నమే యిందులకు చాలదు. నీవు దయతో నా కుటుంబము నందు లక్ష్మి స్థిరపడు నట్లనుగ్రహింపుము. పద్మమాలిని సర్వశో భాయుక్తము, మాతృమూర్తివలె మానదాత్రియునగు లక్ష్మి నీ కృపవలన నన్ను విడువకుండుగాక ! ॥11॥

"ఓమ్ ఆపః సృజన్తు స్నిగ్ధాని
చిక్లీత వస మే గృహే,
ని చ దేవీం మాతరం
శ్రియం వాసయ మే కులే"

అర్థ:- ఓ చిక్లీత ! పరమేశ్వర ప్రేరితమగు నో పురు షార్థమా ! సర్వ ద్రవ్యవినిమాపక దేవ! దివ్య

గుణయుక్తయు, మాన్య కారిణియు నగు లక్ష్మీదేవిని నా గృహమున నివసింప జేయుము. భగవన్ (ఆపః) ప్రాణములు నే నొనర్చు కర్మలు నీ కృపవలన స్నేహ యుక్తములగు వస్తువులను సృజించునుగాక ! ॥12॥

"ఓమ్ ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం
సువర్ణాం హేమమాలినీమ్
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదో మమావహ."

అర్థ:- ఓ జాతవేద ! స్నేహయుక్తయు శోభాయుక్తయు, పుష్టి రూపయు, సుందర వర్ణయు, కాంచన మాలయు, సూర్యుని వలె ప్రకాశ స్వరూపయు, సువర్ణ ప్రచురయు,
సులక్షణ యుక్తయునగు లక్ష్మిని నా సమీపమున నుండునట్లను గ్రహింపుము. ॥13॥

"ఓమ్ ఆర్ద్రాం యః కరిణీం యష్టిం
పింగలాం పద్మమాలినీమ్,
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం
జాతవేదో మమావహ"

అర్థ:- ఓ జాతవేద ! సువర్ణాది ధాతువులను గలిగించునట్టియు, యశస్కారిణియు, స్థాన రథాదుకు సువర్ణ స్తంభ శోభ నొసంగునట్టియు, పీతాది శోభన వర్ణ యుక్తయునగు లక్ష్మిని నాకు ప్రసాదింపుము. ॥14॥

"ఓమ్ తాం మ ఆవహ జాతవేదో
లక్ష్మీ మనపగామినీమ్
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో
దాస్యో శ్వాన్ విందేయం పురుషానహమ్."

అర్థ:- ఓ జాతవేద ! పూర్వోక్త లక్షణములు గలిగి స్థిరముగా నుండు లక్ష్మిని నాకు ప్రసాదింపుము. మఱియు సులక్ష్మియు సుఖలక్షణములు కలదియునైన యీ లక్ష్మి నాకు లభించు గాక ! సంఖ్యాతోలాది రహితమగు ప్రభూత సువర్ణము నీ కృపవలన నాకు లభించునుగాక ! శ్రేష్ఠములగు గోవులు - ఇంద్రియములు, కాంతులు దాసీజనము, ఉత్తములగు పురుషులు, అశ్వములు నన్నియు నాకు లభించుగాక ॥15॥

"ఓమ్ యః శుచిః ప్రయతో భూత్వా
జుహుయాదాజ్య మన్వహమ్
శ్రియః పంచ దశర్చం చ
శ్రీకామః సతతం జపేత్."

అర్థ:- బాహ్యాభ్యంతరములందు పవిత్రుడయిన మనుష్యుడు ప్రీతితో పరమేశ్వరుని ప్రార్థించుచు నీ మంత్రములతో నగ్నియందు ఘృతముతో నాహుతుల నొసంగ నగును. అట్టి వానికి పై మంత్రములలో వర్ణించిన లక్ష్మి లభింపగలదు. లేక లక్ష్మికి సంబంధించిన యీ పదునైదు ఋక్కులతో గూడిన సూక్తమును బాగుగా జపించుచు పరమేశ్వరుని ప్రార్థించినచో నీశ్వరానుగ్ర

హము వలన లక్ష్మిని బొందును ॥16॥

ఇయ్యది శ్రీమద్దయానంద సరస్వతీ స్వామిచే రచింప బడిన భాష్యోపేతమగు లక్ష్మీస్తవమునకు పండిత గోపదేవ్ విరచిత స్వతంత్రానువాదము.

పండిత గోపదేవ్

జననము : క్రీ.శ. 1900 ప్రాంతము

జననీజనకులు : శ్రీ అంబమాంబా రామయార్యులు

స్థానము : కూచిపూడి, తెనాలి తాలూకా

వృత్తి : వైదిక ధర్మ వ్యాపకత

రచనలు : న్యాయ - వైశేషిక - సాంఖ్య - యోగ వేదాంత దర్శనములు, ఈశ - కేన - కఠ ప్రశ్న - ముండక - మాండూక్య ఐతరేయ - తైత్తిరీయ - శ్వేతాశ్వతర - ఛాందోగ్య బృహదారణ్యకోపనిషత్తులు, ఆస్తికవాదము. అ ధర్మ మీమాంస పంచమహాయజ్ఞవిధి, శ్రీమద్ భగవద్గీత, అపశూద్రాధి కరణము, ఋగ్వేద దిభాష్యభూమిక, ఏసుక్రీస్తు రహస్య జీవనము, సంస్కారవిధి, ఋగ్వేదము, వైదిక పర్వ పద్ధ etc.